ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

అన్నమయ్య

జిల్లా వార్తలు

5

ఆదివారం 6 ఏప్రిల్ 2025





సింహుడిపై శ్రీరాముడి చిద్విలాసం

● వేడుకగా స్నపనతిరుమంజనం ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



కల్పవృక్ష వాహనంపై ఊరేగుతున్న సీతారామలక్ష్మణులు

వాల్మీకిపురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం టీటీడీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. ఉదయం సుప్రభాత సేవతో మొదలు ఆలయంలో మూలవర్లకు ప్రత్యేక పూజలు జరిగాయి. భోగోత్సవ మూర్తులైన సీతారామ లక్ష్మణులను కల్పవృక్ష వాహనంపై విశేషాలంకరణలు చేసి పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఉత్సవమూర్తులకు వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ స్నపనతిరుమంజనం వేడుకగా సాగింది. సాయంత్రం ఆలయంలో విశేష భక్తజనం నడుమ రాముడి ఊంజల్‌సేవ వేదపండితులు కమనీయంగా నిర్వహించారు. చివరగా రాత్రికి సీతాలక్ష్మణ సమేతుడైన పట్టాభిరాముడికి అలంకరణలు గావించి సింహవాహనంపై అధిష్టింపజేశారు. రాముడిని దర్శించుకుని భక్తజనం పరవసించిపోయారు. స్థానిక కృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో కర్ణాటక డోలు కునిత నృత్యాలు, తమిళనాడు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కాగా ఆదివారం ఉదయం సర్వభూపాల వాహనసేవ, స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రికి పెద్దశేష వాహనంపై పట్టాభిరాముడి నగరోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ మునిబాలకుమార్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు, అర్చకులు, కృష్ణప్రసాద్‌భట్టర్, కృష్ణరాజు, భాషికాచార్యులు, ధనుష్‌భట్టర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



సింహవాహనంపై పట్టాభిరాముడి నగరోత్సవం

శాస్త్రోక్తంగా అంకురార్పణ

● వైభవంగా ప్రారంభమైన కోదండరాముడి బ్రహ్మోత్సవాలు



పుట్టమన్ను తెస్తున్న వేదపండితులు





అంకురార్పణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



ఆలయం లోపల ప్రత్యేక ఆకర్షణగా పుష్పాలంకరణ

ఒంటిమిట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి పరివార దేవతలకు తిరుమంజనం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం ఆగమ పండితులు రాజేష్‌కుమార్‌ను ఆయన ఇంటివద్ద నుంచి మేళతాళాలతో సాదరంగా స్వాగతం పలికి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం 6 గంటలకు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశ ప్రతిష్ఠ, కలశ పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ చేశారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, ఇన్‌స్పెక్టర్ నవీన్, టీటీడీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● నేడు శ్రీరామనవమి వేడుకలు

కోదండరాముడి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. వేకువజామునే మూల విరాట్‌లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ రంగ మండపం, ధ్వజస్తంభం తదితర ప్రాంతాల్లో వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. నవమి సందర్భంగా ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయనున్నారు. ఇందుకు గాను టీటీడీ అధికారులు తగిన ఏర్పాట్లను చేశారు. క్యూలైన్‌లో భక్తులకు మజ్జిగ, మంచినీళ్లను అందించనున్నారు. ఉదయం 9 గంటలకు ధ్వజారోహణ, సాయంత్రం పోతన జయంతి వేడుకలను నిర్వహించనున్నారు. అనంతరం శ్రీరామచంద్రులు శేషవాహనంపై ఊరేగనున్నారు.

కల్యాణాన్ని ప్రతిఒక్కరూ వీక్షించేలా ఏర్పాట్లు

● జేఈవో వీరబ్రహ్మం

ఒంటిమిట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కల్యాణవేదిక వద్దనున్న ప్రతిఒక్క భక్తుడు కల్యాణాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. శనివారం కల్యాణవేదిక వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం టీటీడీ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ ఈవో శ్యామలరావు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు పటిష్ట ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. కల్యాణోత్సవాన్ని ప్రతిఒక్కరూ తిలకించేలా 15 ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఆలయం కల్యాణవేదిక ప్రాంతాల్లో 38 దేవతామూర్తుల విగ్రహాలను, 100 సీసీ కెమెరాలు, 3 డ్రోన్‌లు, 3 కంట్రోల్ రూములు, 2400 మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉత్సవాలకు మూడు లక్షల తాగునీటి బాటిళ్లు, 250 మంది పారా మెడికల్ సిబ్బంది, 18 మెడికల్ టీమ్‌లు, 8 అంబులెన్స్‌లు, 35 మంది వైద్యనిపుణులు అగ్నిమాపక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కల్యాణవేదిక ఆలయం పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్‌తో పుష్పాలంకరణ చేస్తున్నామని తెలిపారు. కల్యాణవేదిక ప్రవేశ ప్రారంభంలోనే తలంబ్రాల పంపిణీ కోసం 16 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్‌ఎర్విన్, టీటీడీ సీఈ సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, అన్నప్రసాద ప్రత్యేక అధికారి శాస్త్రి, రవాణశాఖ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు ప్రశాంతి సెల్వం, శివప్రసాద్, ఎస్టేట్ అధికారి గుణభూషణరెడ్డి, డీపీపీ కార్యదర్శి శ్రీరామరఘునాథ్, తహసీల్దారు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణవేదికను పరిశీలిస్తున్న జేఈవో

బాబుజగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

● జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి(కలెక్టరేట్), ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్‌లో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జేసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ సమతావాది, మానవతావాది, సుపరిపాలనాధ్యక్షుడు డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ అని, ఆయన దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి జయప్రకాశ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టన్నెల్ @ హంద్రీ-నీవా..!

● రక్షణ నుంచి నీటి సరఫరా వరకూ..!

● సులభతరమైన సొరంగం తవ్వకాలు

● ఉమ్మడి జిల్లాలో మూడు ప్రాజెక్టులు

● జలయజ్ఞంతో మొదలై.. ప్రజలకు చేరువై...



6

6



మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్పీ

శ్రీరామనవమి పండుగను

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయా పరిధిల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించినా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తప్పకుండా అనుమతి తీసుకోవాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. పండుగ సందర్భంగా డీజే లాంటి కార్యక్రమాలను నిర్వహించరాదని, సాంప్రదాయ పద్ధతిలో పండుగ జరుపుకోవాలని సూచించారు. అలాగే మైనర్లకు బైకులు ఇచ్చిన తల్లి దండ్రులు, సంరక్షకులపై కేసులు నమోదు చేయడంతో పాటు, ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తూ, సైలెన్సర్లు తీసివేసి బైకులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు



రామానాయుని చెరువులో ఇసుక కోసం తవ్విన గుంతలు



మండలంలోని ఇసుకను అక్రమార్కులు కొల్లగొట్టేస్తున్నారు. ప్రతిరోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. ఈ ఇసుక కోసం కుంటలు, చెరువులు, వంకలను చెరబట్టారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొనే ఆయకట్టు రైతులపై ఇసుక వ్యాపారులు దౌర్జన్యాలకు పాల్పడడంతో స్థానికులు అక్రమ రవాణాపై నోరుమెదపడం లేదు. ఈ క్రమంలో చెరువులో ఇసుకను యంత్రాలతో తవ్వి బయట ప్రాంతాలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుకాసురుల ఆగడాలకు చెరువులు, కుంటలు రూపురేఖలు కోల్పోతున్నాయి.

ఇసుకను తోడేస్తున్నారు...!

● రామానాయుని చెరువును చెరబట్టారు ● యంత్రాలతో తవ్వకాలు

గుర్రంకొండ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తరిగొండ రామానాయునిచెరువు, మర్రిపాడు హరిహరాదుల చెరువు ఇరిగేషన్‌కు సంబంధించినవి. ఈ చెరువులో కొన్నేళ్లగా ఎవరూ అక్రమంగా మట్టి గానీ, ఇసుక గానీ తవ్వలేదు. ఈ క్రమంలో కొందరు వైసీపీ నాయకులు కొన్ని నెలలుగా అక్రమ ఇసుక రవాణాపై దృష్టి పెట్టారు. దీంతో రామానాయునిచెరువు, హరిహరాదుల చెరువులో ఇసుకను ట్రాక్టర్ల ద్వారా ప్రతి రోజు పదుల సంఖ్యలో తరలిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారడంతో కొన్ని రోజులు మిన్నుకుండిపోయారు. అక్రమ ధనార్జనకు అలవాటు పడిన వైసీపీ నాయకులు ప్రస్తుత ప్రభుత్వంలోని కొందరు ముఖ్య నేతలతో చేతులు కలిపారు. ఇదే అదునుగా భావించి ఈ చెరువులో ఇసుకను తవ్వేస్తున్నారు. ఇసుక తవ్వకాల కోసం యంత్రాలను వినియోగిస్తున్నారు. ప్రతిరోజూ ఇసుకను తరలించడానికి చెరువులో పగటిపూటే ఇష్టానుసారంగా ఎక్స్‌కవేటర్ సాయంతో మట్టి పొరలను తొలగిస్తున్నారు. అనంతరం ఇసుకను జేసీబీలతో ట్రాక్టర్లకు లోడ్ చేసి బయట ప్రాంతాలకు తరలిస్తున్నారు. ట్రాక్టర్ ఇసుక లోడ్‌ను రూ.3 నుంచి 4 వేలకు విక్రయిస్తూ లక్షలాది రూపాయలను మూటకట్టుకుంటున్నారు. చెరువులో ఇసుక అక్రమ రవాణాను ఆయకట్టు రైతులు, ప్రజలు అడ్డుకుంటే వారిపై దాడులకు పాల్పడడం, లేదంటే అక్రమంగా కేసులు పెడతామంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారు. దీంతో రైతులు, ప్రజలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

ఇసుక తవ్వితే సీజ్ చేస్తాం

గుర్రంకొండ మండలంలోని చెరువులు, కుంటల్లో ఇసుకను అక్రమంగా తరలించరాదు. ఇసుకను స్థానికుల అవసరాల కోసమే ట్రాక్టర్లలో తీసుకెళ్లాలి. అంతే కానీ యంత్రాలతో చెరువులో ఇసుకను తవ్వరాదు. అందుకు భిన్నంగా ఇసుకను తవ్వి బయట ప్రాంతాలకు తరలిస్తే సీజ్ చేస్తాం.

- శ్రీనివాసులు, తహశీల్దార్, గుర్రంకొండ, మండలం.

అటవీ వన్యప్రాణుల సంరక్షణకు కృషి

● కడప - రేణిగుంట ఎన్‌హెచ్ రహదారికి అటవీశాఖ క్లియరెన్స్‌పై సమీక్ష

● ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అజయ్‌కుమార్‌నాయక్



కనుమలోపల్లి సమీపాన కోతుల వంకను పరిశీలిస్తున్న అధికారులు

సిద్దవటం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో అటవీ వన్యప్రాణుల సంరక్షణకు కృషి చేస్తామని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అజయ్‌కుమార్‌నాయక్ తెలిపారు. మండలంలోని జేఎంజే కళాశాల సమీపంలోని కోతుల కోనవంక బ్రిడ్జి సమీపంలో శనివారం కడప - రేణిగుంట 716 ఎన్‌హెచ్ రహదారికి సంబంధించిన అటవీశాఖ క్లియరెన్స్‌పై నేషనల్ హైవే తిరుపతి పీడీ వెంకటేశ్వర్లు, సైట్ ఇంజనీర్ దిలీప్‌తో ఆయన సమీక్షించారు. గత రెండేళ్ల నుంచి అటవీ పర్యావరణ వన్యప్రాణుల క్లియరెన్స్ లేనందున నేషనల్ హైవే పనులు ఆగిపోయాయి. ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులు కోతుల కోన బ్రిడ్జి నుంచి చర్చి వరకు వన్యప్రాణుల కదలికల కోసం మొత్తంగా 1100 మీటర్లు ఎలివేటెడ్ రోడ్డు నిర్మిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. అనంతరం పీసీసీఎఫ్ మాట్లాడుతూ అటవీ సంపదకు, పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా నేషనల్ హైవే పనులను చేపట్టాల్సి ఉందన్నారు. వన్యప్రాణుల కదలికల కోసం కమిటీ ప్రతిపాదనల మేరకు కనుమలోపల్లె గ్రామ పరిధిలోని కోతులవంక బ్రిడ్జి నుంచి చర్చి వరకు 5.5 కి.మీ. ఎలివేటెడ్ రోడ్డు నిర్మించాల్సి ఉందని తెలిపారు. కడప జిల్లాలోని కడప, గండికోట, బద్వేల్, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో కొండ ప్రాంతానికి దగ్గరగా సేదదీరేందుకు పర్యాటకుల కోసం నగర వనాలు నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పులుల గణన జరుగుతుందని, ప్రస్తుత వేసవిలో అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులు బయటకు రాకుండా సాసర్ తొట్లను ఏర్పాటు చేసి వాటిలో నీటిని నింపి దాహార్తి తీరుస్తున్నామన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. షాడో డీఎఫ్‌వో రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా తగ్గుముఖం పట్టిందని, అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు 22 బేస్ క్యాంపులను, కడప-నెల్లూరు, అన్నమయ్య జిల్లాల సరిహద్దులో 9 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కడప డీఎఫ్‌వో వినీత్‌కుమార్, స్క్వాడ్ సబ్ డీఎఫ్‌వో స్వామి వివేకానంద, ట్రైనీ డీఎఫ్‌వో శ్రీకాంత్, కడప రేంజర్ ప్రసాద్, సెక్షన్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ అధికారులు, అసిస్టెంట్ బీట్ అధికారులు పాల్గొన్నారు.

టన్నెల్ @ హంద్రీ-నీవా..!




మదనపల్లె మండలం కాట్లాటపల్లె వద్ద బూమర్‌తో టన్నెల్ తవ్వకం (ఫైల్)

- రక్షణ నుంచి నీటి సరఫరా వరకూ..!
- సులభతరమైన సొరంగం తవ్వకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు ప్రాజెక్టులు
- జలయజ్ఞంతో మొదలై.. ప్రజలకు చేరువై...


మదనపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాజుల కాలంలో శత్రువుల నుంచి రక్షణ కోసం, జైళ్లలో ఖైదీలు తప్పించుకోవడానికి ఏర్పాటు చేసుకునే టన్నెల్ (సొరంగం) వ్యవస్థ ప్రస్తుతం సాధారణమైంది. కాలక్రమేణా అది రవాణా రంగానికి అటు నుంచి మరింత విస్తరించి నీటి సరఫరాకు ఉపయోగపడుతోంది. కాలువలు తవ్వడానికి వీలులేని కొండలు, గుట్టల్లో టన్నెల్ ఏర్పాటు చేసి వాటి ద్వారా నీరు తరలిస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2005లో జలయజ్ఞం పనుల్లో భాగంగా మొదలైన టన్నెల్ వ్యవస్థ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2016లో మదనపల్లె, పెద్దమండ్యం, గుడుపల్లె మండలాల్లో హంద్రీ-నీవా పనులతో ప్రజలకు పరిచయమైంది. తాజాగా శ్రీశైలం ఎస్ఎల్‌బీసీలో ఇటీవల జరిగిన ప్రమాదం నేపథ్యంలో టన్నెల్‌పై మరోసారి ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. టన్నెల్ అంటే ఏంటి? దీనిని ఎలా తవ్వుతారు..? అందులో వచ్చిన మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశీలనాత్మక కథనం.

సొరంగం ప్రతిపాదన ఎప్పుడంటే ?

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో హంద్రీ-నీవా పనుల్లో సొరంగం పనులు కీలక భూమిక పోషించాయి. కాలువను 20 మీటర్ల నుంచి 30 మీటర్ల లోతు వరకు మాత్రమే తవ్వగలరు. మరింత లోతు వెళ్లాల్సి



సొరంగం నుంచి రాళ్లు, మట్టిని బయటకు తరలిస్తున్న టిప్పర్లు (ఫైల్)



సొరంగం లోపలి భాగం (ఫైల్)

వస్తే టన్నెల్ తవ్వడానికి అయ్యే ఖర్చు కంటే ఎక్కువ, క్లిష్టతరం కూడా. మరోవైపు కాలువ.. కొండలు, గుట్టలను చుట్టేయాల్సి వచ్చే సందర్భంలో సొరంగం ప్రతిపాదనకు వెళతారు. పెద్దమండ్యం మండలం సి.గొల్లపల్లె వద్ద ప్రధాన కాలువ, మదనపల్లె మండలం కాట్లాటపల్లె, రామిరెడ్డిగారిపల్లె వద్ద పుంగనూరు బ్రాంచి కెనాల్, గుడుపల్లె వద్ద కుప్పం బ్రాంచ్ కెనాల్‌పై వీటిని చేపట్టారు.

అక్షాంశం-రేఖాంశంతో దిశ నిర్ణయం

సొరంగ మార్గాన్ని అక్షాంశం-రేఖాంశం ఆధారంగా కచ్చితంగా నిర్ణయిస్తారు. టన్నెల్‌ను ఎంట్రెన్స్, ఎగ్జిట్ రెండు వైపుల నుంచీ తవ్వకం మొదలు పెడతారు. రెండు వైపుల నుంచి తవ్వే రాళ్లు, మట్టిని బయటకు తీసుకురావడానికి అనుకూలంగా ఆడిట్ పాయింట్‌ను నిర్ణయిస్తారు. కంపాస్ ఆధారంగా ఉత్తర ధ్రువంలో ప్రారంభ మార్గం 11 డిగ్రీల కోణంలో ఉంటే..రెండో వైపు ఎగ్జిట్ మార్గంలో 191 డిగ్రీల కోణంలో ఉండే విధంగా రూపొందిస్తారు. ఇందులో ఒక డిగ్రీ వ్యత్యాసం వచ్చినా..రెండు వైపుల నుంచి వెళ్లే సొరంగ మార్గాలు కలుసుకోవు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇంజనీర్లు టన్నెల్ వెళ్లే మార్గాన్ని దిశలో ఏమాత్రం తేడా లేకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

రాయి పటిష్టతకు పరీక్షలు

టన్నెల్ తవ్వే ముందు కొండ, గుట్టలోని రాయి స్థితిని అంచనా వేయడానికి జియాలజిస్టులు కొన్ని పరీక్షలు నిర్వహిస్తారు. బోర్లు, ఎలక్ట్రిక్ పద్ధతిలో రాయి, మట్టి నమూనాలు సేకరించి పటిష్టతను నిర్ధారించి సొరంగం తవ్వకం మొదలు పెడతారు. ఇందులో రాయిని వెరీ గుడ్, గుడ్, ఫెయిర్, పూర్, వెరీపూర్ అనే విభాగాలుగా నిర్ణయిస్తారు. పనులు ప్రారంభం అయ్యాక.. ఇందులో ఏ రకం రాయి, మట్టి వచ్చినా..దానికి అనుగుణమైన సాంకేతిక పద్ధతులను అనుసరిస్తారు. ఇందులో గుడ్ రకం రాయిలో టన్నెల్ తవ్వకానికి అయ్యే ఖర్చుతో పోలిస్తే..ఫెయిర్‌కు రెట్టింపు ఖర్చు, తర్వాత పూర్‌కు, వెరీపూర్ స్థాయికి వెళ్లే సరికి ఎనిమిది రెట్లు ఖర్చు అవుతుందని అంచనా. అంటే రాయి, మట్టి బలహీనమయ్యే కొద్దీ..సమయం, ఖర్చు రెట్టింపు అవుతుంది.

టన్నెల్ తవ్వకం ఇలా..!

టన్నెల్‌ను గతంలో గడ్డపారలతో వడ్డెరలు, నైపుణ్యం గల కూలీలు మాన్యువల్‌గా తవ్వుతుండగా, తర్వాత కాలంలో డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పద్ధతులు అనుసరించారు. ప్రస్తుతం ఆ వ్యవస్థలో పలు రకాల ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో బూమర్, బోరింగ్ యంత్రాలతో సొరంగాలు తవ్వుతున్నారు. సొరంగాన్ని మాన్యువల్‌గా తవ్వడం ఒక పద్ధతి అయితే, రిగ్గులతో రంధ్రాలు పెట్టి పేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ చేయడం రెండోరకం. బూమర్‌తో నిర్దేశిత సర్కిల్‌లో రంధ్రాలు పెట్టడం మూడో మార్గమైతే.. టన్నెల్ నిర్దేశిత ప్రాంతం మొత్తం ఒకేసారి బోరింగ్ మిషన్‌తో (బోర్ డ్రిల్లింగ్ బిట్ తరహాలో) తవ్వడం నాలుగో పద్ధతి. ఆరు కంపార్ట్‌మెంట్లతో కూడిన రైలు లాంటి పరికరం ఇది. రూ.కోట్లు విలువ చేసే ఈ యంత్రాన్ని ప్రకాశం జిల్లా వెలుగొండ ప్రాజెక్టు సొరంగం పనుల్లో ఉపయోగించారు. దీనిని తిరిగి వెనక్కి తీసుకునే అవకాశం ఉండదు. అందులోనే వదిలేస్తారు.

ఏడు రోజులు నిలిస్తేనే ముందుకు..!

తవ్విన టన్నెల్ కూలకుండా ఎన్ని రోజులు ఉంటుందనే దానిపైనే తవ్వకం కొనసాగింపు ఆధారపడి ఉంటుంది. కనీసం ఏడు రోజులు నిలచి ఉంటుందని నిపుణులు నిర్ధారించాకే పనులు కొనసాగిస్తారు. టన్నెల్ కూలిపోకుండాతీసుకునే చర్యలకే కనీసం ఏడు రోజుల సమయం పడుతుంది. అంతకంటే తక్కువ లైఫ్ ఉన్న టన్నెల్‌లోకి వెళ్లరు. అర్ధచంద్రాకారంలో ఉన్న టన్నెల్ చుట్టూ రిబ్బులు ఏర్పాటు చేసి (ఇనుప ప్లేట్లు), ఇతర సాంకేతిక పద్ధతుల్లో దానిని స్థిరీకరించిన తర్వాతే పనులు ప్రారంభిస్తారు. ఒకవేళ మధ్యలో ఎక్కడైనా టన్నెల్ కూలితే.. దాని పునరుద్ధరణకు ఎక్కువ సమయంతో పాటు, 20 రెట్లు అధికంగా ఖర్చు అవుతుందని అంచనా.

కార్మికులకు నమ్మకం కలిగించాకే..!

కార్మికులు పనిచేయడానికి వెళ్లే ముందు టన్నెల్ సామర్థ్యాన్ని ఇంజనీర్లు పరీక్షిస్తారు. టన్నెల్ పైభాగాన్ని సుత్తితో కొడుతూ శబ్దాన్ని అంచనా వేస్తూ.. పై పొరల దృఢత్వాన్ని నిర్ధారిస్తారు. పైభాగం నుంచి రాళ్లు, మట్టి పెళ్లలు పడే అవకాశం లేదని నిర్ధారించుకున్నాకే.. కార్మికులంతా లోనికి ప్రవేశిస్తారు. ఎక్కడైనా..పెచ్చులు ఊడి పడే అవకాశముందని గుర్తిస్తే.. రాతి పొరలను కలుపుతూ డ్రిల్లింగ్ వేసి నట్ అండ్ బోల్టుతో లూజ్ మట్టి, పెచ్చులు పడకుండా కుట్టేస్తారు. తమకు భయం లేదని నిర్ధారించుకున్న తర్వాతే ఇంజనీర్లు, కార్మికులు హెల్మెట్ ధరించి సొరంగంలోకి ప్రవేశిస్తారు.



సొరంగంలోని బ్లాస్టింగ్ పొగ, గాలిని బయటకు పంపే బెలూన్ (ఫైల్)

6.50 మీటర్ల వ్యాసంతో టన్నెల్ తవ్వకం

నీటి ప్రవాహాన్ని బట్టి సొరంగాన్ని 6.50-7.0 మీటర్ల వ్యాసంతో తవ్వుతారు. బూమర్‌తో 3 మీటర్ల లోతు రంధ్రాలు చేసి, అందులో పేలుడు పదార్థం నింపి పేలుస్తారు. అడుగు గ్యాప్‌తో టన్నెల్ చుట్టూ రంధ్రాలు పెడతారు. మొదట పైభాగంలోని రౌండ్‌లను, తర్వాత 40 మి.లి.సెకన్ల వ్యవధిలో మధ్యభాగంలోని రంధ్రాల్లో జిలెటిన్ స్టిక్స్ పేలుస్తారు. మొదటి పేలుడుకు టన్నెల్ సర్కిల్ వెంబడి గ్యాప్ ఏర్పడగా, మధ్య పేలుడుతో మొత్తం రాయి, మట్టి శిథిలాలు కింద పడిపోయి సొరంగం ఆకృతి ఏర్పడుతుంది. తర్వాత పేల్చిన రాళ్లు, మట్టిని ఎక్స్‌కవేటర్‌తో తొలగించి టిప్పర్లతో బయటకు తెస్తారు. అదే బోరింగ్ మిషన్ పద్ధతిలో రైలు వెనుక ఉన్న ట్రాలీలతో బయటకు తెస్తారు.

హంద్రీ-నీవాపై మూడు చోట్ల తవ్వకం

మదనపల్లె మండలం కాట్లాటపల్లె వద్ద 2 కి.మీ. తవ్వగా, పెద్దమండ్యం మండలం సి.గొల్లపల్లె వద్ద ప్రతిపాదించిన అయిదు కి.మీ.లలో 1.50 కి.మీ. వద్ద కూలిపోయింది. కుప్పం బ్రాంచి కెనాల్‌లో 400 మీటర్లు తవ్వారు. వీటిని 6.50 మీటర్ల వ్యాసంతో, బ్లాస్టింగ్ పద్ధతిలో పూర్తి చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రాజెక్టు రూపకల్పనలో ఇవి లేకపోయినా.. తర్వాత ప్రతిపాదించారు. అక్కడ కాలువలను తవ్వి కొండలు, గుట్టలను చుట్టేయడం కంటే సొరంగమే మేలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా కుప్పం బ్రాంచి కెనాల్‌పై గుడుపల్లె మండలం యామగానిపల్లె వద్ద 4 కి.మీ.. కొండ చుట్టూ కాలువ తవ్వాల్సి రావడంతో 400 మీటర్లు కొండలో సొరంగం తవ్వారు. ఇందులో కాలువ తవ్వకానికి రూ.6 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయగా, తర్వాత రూ.2 కోట్లతో టన్నెల్ పూర్తి చేశారు.

విష వాయువులు బయటకు..!

టన్నెల్‌లో బ్లాస్టింగ్ ద్వారా వెలువడే విషవాయువులను బయటకు పంపడానికి బెలూన్, యంత్రాల సాయంతో గాలిని లోపలికి పంపుతారు. బెలూన్ వెంబడి గాలి లోనికి వెళితే, అక్కడి విషవాయువులు గాలితో కలిసి టన్నెల్ గుండా బయటకు వస్తాయి. ఈ ప్రక్రియ జరగడానికి కనీసం రెండు గంటల సమయం పడుతుంది. రోజువారీ బూమర్‌తో 4 గంటలు పనిచేస్తే.. వాటిని పేల్చడానికి 2 గంటలు తీసుకుంటుంది. బ్లాస్టింగ్ తర్వాత శిథిలాలను టిప్పర్ల ద్వారా బయటకు పంపడానికి మరో 2 గంటలు పడుతుంది. రోజూ రెండు బ్యాచ్‌లుగా పనిచేసే ఇంజనీర్లు, కార్మికులు ఆ సమయంలో సొరంగంలో మరోవైపు నుంచి పనిచేస్తుంటారు.

నీరు పల్లమెరుగనే నానుడికి నీళ్లొదిలాం..



ఎంతసేపు గ్రావిటీ ద్వారానే నీళ్లను తీసుకెళ్లాలనే నియమానికి నీళ్లొదిలాం. నీటిని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చనే సిద్ధాంతంతో లిఫ్ట్ సిస్టంను ప్రతిపాదించాం. ఆ తర్వాత టన్నెల్‌కు వెళ్లాం. అంతకు ముందు నంద్యాల-గిద్దలూరు మధ్య రైల్వే టన్నెల్‌ను అప్పట్లో గొప్పగా చెప్పుకునేవారు. దీనిని బ్రిటీష్ హయాంలో తవ్వారు. ఆ తర్వాత సాగునీటి రంగంలో మొదటగా నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌లో 1960లో తవ్వారు. ఏపీలో హంద్రీ-నీవా రాకతో ఈపీసీ పద్ధతిలో టన్నెల్ చేయగలం అనే ధైర్యం వచ్చింది. మట్టిలో కంటే రాతి నేలల్లో సొరంగం తవ్వడం సులభం. పటిష్టంగా ఉంటుంది. హంద్రీ-నీవాలో నాలుగు మీటర్ల వెడల్పు సరిపోయినా.. ఆరు మీటర్లు తవ్వాల్సి వచ్చింది. అంత చిన్న సైజులో యంత్రాలు అందుబాటులో ఉండవు. ఉన్నా..ఖరీదైనవి. ఒకప్పుడు సొరంగం తవ్వకాల్లో నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు జర్మనీ, రష్యా, ఫ్రాన్స్ దేశాలకే పరిమితం కాగా, ప్రస్తుతం వారు రాష్ట్రంలోనూ ఉన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఇతర దేశాల నిపుణులే సొరంగాల పనులు చేయగా, హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టుల్లో మేమే వాటిని ప్రతిపాదించాం.

-ఆర్.మురళీనాథ్‌రెడ్డి, హంద్రీ-నీవా, రిటైర్డ్ సీఈ, వెలుగొండ.

మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్పీ



డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మహనీయుల త్యాగాలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం ఆయన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. బాబుజగ్జీవన్‌రామ్ దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆదర్శనేత అని, మంచి నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్మరణీయుడయ్యారన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి, ఏఆర్ ఆర్‌ఐలు వీజే రామకృష్ణ, ఎం.పెద్దయ్య, మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శంకరమల్లయ్య, రెడ్‌శ్యాండిల్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ మధు, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- డిప్యూటీ సీఎం ఓఎస్డీ మధుసూదన్

తంబళ్లపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కోటకొండ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఓఎస్డీ, విజయవాడ ఆర్డీవో మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్వగ్రామమైన తంబళ్లపల్లె మండలం కోటకొండకు వచ్చారు. ఈ సందర్భంగా కోటకొండ సచివాలయంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, స్థానికులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో హైస్కూలు భవనంతో పాటు పలు చోట్ల సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాలు చేపట్టాలని, ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలాలు మంజూరు చేయాలని, నూతన పింఛన్లు ఇవ్వాలని తదితర సమస్యలను స్థానికులు ఓఎస్డీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆయా శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. కాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓఎస్డీగా నియమితులైన తర్వాత తొలిసారి స్వగ్రామానికి వచ్చిన మధుసూదన్‌కు ప్రజలు, కుటుంబసభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఏపీవో అంజినప్ప, ఎంఈవో త్యాగరాజు, ఈవోఆర్డీ దిలీప్‌కుమార్‌నాయక్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం ఓఎస్డీ మధుసూదన్

జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యుల ఎంపిక కోసం..
ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు

- కమిటీలో వైవీయూ మహిళా ప్రొఫెసర్‌కు అవకాశం

కలికిరి/కడపఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాయచోటిలో ఏర్పాటు కానున్న జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులను ఎంపిక చేసేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటితో పాటు రాష్ట్రంలోని మిగతా 13 కొత్త జిల్లా కేంద్రాల్లో జువైనల్ జస్టిస్ బోర్డులు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు బోర్డులో చైర్మన్, సభ్యుల పదవుల కోసం ఆసక్తి ఉన్నవారు ఈ నెల 9వ తేదీలోగా దరఖాస్తు పంపుకోవాలని కోరుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ బోర్డుకు అర్హులైన చైర్మన్, సభ్యులను ఎంపిక చేయడానికి తాజాగా ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి యు.దుర్గాప్రసాదరావును నియమించారు. ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా ఆ శాఖ కార్యదర్శి వ్యవహరించనున్నారు. సభ్యులుగా తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వి.లలితకుమారి, కడప యోగివేమన వర్శిటీ సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లలిత, ఏపీ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతితో పాటు ఒక యునిసెఫ్ ప్రతినిధి, సౌత్ రీజినల్ రీసోర్స్ సెంటర్ ఫర్ చిల్డ్రన్ ఇండియా ఫౌండేషన్ నుంచి మరో ప్రతినిధితో ఈ ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. మూడేళ్ల పాటు ఈ కమిటీ కార్యకలాపాల్లో పాల్గొంటుందని పేర్కొంటూ రాష్ట్ర స్త్రీ, బాలల, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి ఆదేశాలు జారీ చేశారు.

పార్టీ బలంగా ఉంటేనే మనం బలంగా ఉంటాం

- ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి



టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కిశోర్‌కుమార్ రెడ్డి

కలికిరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతమై ప్రజల్లో విశ్వసనీయత పొందితేనే మనమంతా బలంగా వుంటామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో అంతా కలిసికట్టుగా వుంటూ పార్టీ నిర్మాణాత్మకంగా బలపడేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో శనివారం నగరిపల్లెలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చేసిన అరాచకాలను, అందుకు ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను గుణపాఠంగా స్వీకరించాలని సూచించారు. భూ కబ్జాలకు, దందాలకు పాల్పడితే సమర్థించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆ దారిలో వున్నవారు సరిదిద్దుకోవాలన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి మన వద్దకు వచ్చేవారు 10 శాతం మంది మాత్రమే వుంటారని, మరో 90 శాతం మంది మనం చేసే పనులను నిశ్శబ్దంగా గమనిస్తుంటారని, ఎన్నికల్లో వారు తీర్పుతో సమాధానం చెబుతారన్నారు. వాల్మీకిపురంలో గత పదిహేనేళ్లుగా అర్ధంతరంగా ఆగిపోయిన జైలు, అగ్నిమాపక కేంద్రాల భవనాలు తొందరలో పూర్తవుతాయన్నారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరించని అధికారులు అవసరం లేదని, అలాంటి వారిని గుర్తించి సాగనంపాల్సి వుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికలు చట్టబద్ధంగా జరుగుతాయని, నాయకులు ఇప్పటి నుంచే ప్రజలతో మమేకం కావాలని సూచించారు. సమావేశం అనంతరం పీలేరు, కలికిరి, వాల్మీకిపురం మార్కెట్ కమిటీలకు తాజాగా నియామకాలు పొందిన చైర్మన్లు పురం రామ్మూర్తి, మాలతి, కోసూరి చంద్రమౌళిలతో పాటు డైరెక్టర్లను సన్మానించారు.

ఏపీజేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

మదనపల్లెఅర్బన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్జీవో హోంలో శనివారం ఏపీజేఏసీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో మదనపల్లె డివిజన్ చైర్మన్‌గా నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీగా మధుసూదన, కోశాధికారిగా రెడ్డిశేఖర్ ఎన్నికయ్యారు. అలాగే కో-చైర్మన్లుగా రవిప్రకాష్, విజయకుమార్, నరసింహులు, విజయ్‌కుమార్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు కార్యవర్గ సభ్యులుగా హేమలత, అశోక్, రామచంద్రారెడ్డి, రమాదేవి, సుధాకర్, మోహన్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, శేఖర్‌రెడ్డి, గిరివర్ధన్‌నాయుడు, చిన్నప్ప, గాలి రవీంద్ర, విద్యాధరరావు, రవినాయక్, మోహన్, నాగరాజ, ఆనందరెడ్డి, వెంకటయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సుమారు 32 ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యయ, పెన్షనర్ల, కార్మిక సమస్యలపై ప్రాతినిధ్యం వహించి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

సౌమ్యనాథస్వామి ఆలయ నిర్వహణకు టీటీడీ నిధులు

కలికిరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం నిర్వహణకు, జీతాల చెల్లింపులకు నిధులు విడుదల చేయడానికి టీటీడీకి అనుమతినిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీటీడీ స్వాధీనంలో ఉన్న ఈ ఆలయం నిర్వహణ, సిబ్బంది జీతాల కోసం ఇతర 32 ఆలయాలకు చెల్లిస్తున్న నియమాల మేరకు నిధులు విడుదల చేయడం కోసం టీటీడీ ప్రభుత్వ అనుమతి కోరింది. ఈ మేరకు టీటీడీకి అనుమతినిస్తూ దేవదాయ శాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు.

ఈతకు వెళ్లి యువకుడి మృతి



శ్రీనివాసులు (ఫైల్‌ఫొటో)

సిద్దవటం/ఒంటిమిట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం మండలంలోని ముమ్మడిగుంటపల్లె గ్రామంలో శనివారం మధ్యాహ్నం బావిలో తోటి విద్యార్థులతో ఈతాడుతూ ఒంటిమిట్ట మండలం పి.కొత్తపల్లె గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీనివాసులు (16) అనే బాలుడు ప్రమాదవశాత్తూ మృతిచెందినట్లు గ్రామస్థులు తెలియజేశారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ మహ్మద్‌షరీఫ్‌ను వివరణ కోరగా తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. కాగా శ్రీనివాసులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాశాడు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు మృతదేహానికి నివాళులర్పించారు.

అంతర జిల్లా దొంగలు అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ కొండయ్యనాయుడు

మదనపల్లెఅర్బన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లా దొంగలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ కొండయ్యనాయుడు తెలిపారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లా గూడురు మండలం చనగొండ్ల గ్రామానికి చెందిన మాదిగ దావీద్ కుమారుడు మాదిగ జార్జి (26) గుజిరీ వ్యాపారం నిర్వహిస్తూ జీవిస్తున్నాడని, అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం భైరవ గుట్ట గ్రామానికి చెందిన రమణ కుమారుడు రెడ్డిశేఖర్ (23) మోల్డింగ్ కమ్మీపని చేస్తు జీవిస్తున్నాడని తెలిపారు. వీరు ఇరువురు ఒక్కటై కురబలకోట మండలం అంగళ్లు, మదనపల్లె మండలం, సీటీఎం తదితర ప్రాంతాల్లో షాపు రూముల షట్టర్లు కట్ చేసి దొంగతనాలకు పాల్పడేవారని తెలిపారు. రాబడిన సమాచారం మేరకు ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్, జిల్లా క్రైమ్‌పార్టీ సిబ్బంది కలిసి శనివారం కడప-మదనపల్లెరోడ్ కడపక్రాస్ వద్ద నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి టీవీ, ల్యాప్‌ట్యాప్, 50 కేజీల కాపర్ వైరు, రెండు టేబుల్ ఫ్యాన్లు రికవరీ చేశామన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

వ్యక్తిపై దాడి.. ముగ్గురిపై కేసు నమోదు

కలకడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని నవాబ్‌పేట పంచాయతీ మండెంవారిపల్లెకు చెందిన రవీంద్రనాథ్‌రెడ్డిపై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. రవీంద్రనాథ్‌రెడ్డి ఇంటికి సమీపంలోనే మునిరెడ్డి ఉంటున్నాడన్నారు. రవీంద్రనాథ్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డితో ఆర్థిక లావాదేవిల విషయంగా వాదించుకున్నారు. ఈ క్రమంలో తమను ఉద్దేశించి మాట్లాడారంటూ మునిరెడ్డి, అతని భార్య రాణి, కుమారుడు ముఖేష్‌రెడ్డి కలిసి రవీంద్రనాథ్‌రెడ్డిపై దాడి చేసి గాయపరచినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

ఐటీడీపీ నేతకు ఆర్థిక సాయం

మదనపల్లెఅర్బన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పుంగనూరు నియోజకవర్గం టీడీపీ యువనేత దొమ్మలపాటి నగేష్ బాబు (ఆర్‌వీటి బాబు) మరోసారి దాతృత్వం చాటుకున్నారు. అప్పుల బాధ తాళలేక నాలుగురోజుల క్రితం మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెకు చెందిన ఐటీడీపీ ఉపాధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆర్‌వీటి బాబు వెంటనే రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ చెక్కును జిల్లా చేనేత విభాగం టీడీపీ అధ్యక్షుడు బొమ్మిశెట్టిపురుషోత్తం చేతుల మీదుగా వెంకటేష్ భార్యకు అందించారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశీ, శ్రీరామ్, ముంబై దుర్గా, మహబూబ్‌ఖాన్, మోహన్ నాయుడు, అనిల్, రెడ్డిశేఖర్ నాయుడు, లోకేష్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

పులివెందుల వద్ద ప్రారంభానికి నోచుకోని బనానా ప్రాసెసింగ్ క్లస్టర్



అరటి రైతులు ఇప్పటి వరకు కాయలతోనే ఆదాయం ఆర్జించేవారు. కాయలతోనే కాదు అరటిచెట్లు కాండం, ఆకులు కూడా వారికి ఆదాయవనరుగా మారే అవకాశం ఉంది. అలాగే నిరుద్యోగ యువత, చిరువ్యాపారులకు కూడా ఉపాధి దొరుకుతుంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే మొట్టమొదటిగా పులివెందులలో బనానా ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేసింది. దీన్ని గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభం కూడా చేశారు. ఆ తరువాత అటు వైపు చూడలేదు. దీంతో క్లస్టర్ తలుపులు తెరుచుకోలేదు. ఉత్పత్తులు జరగడం లేదు. దీనిపై కూటమి ప్రభుత్వం అయినా స్పందిస్తుందా అని ఎదురు చూపులు చూస్తున్నారు.

బనానా ప్రాసెసింగ్.. జరిగేనా...!

- రూ.4.80 కోట్లతో క్లస్టర్ ఏర్పాటు
- ప్రత్యక్షంగా 30, పరోక్షంగా 500 మందికి ఉపాధి
- ప్రారంభించినా.. ఉత్పత్తులకు నోచుకోని వైనం
- కూటమి ప్రభుత్వం దృష్టిసారించేనా

పులివెందుల రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామ సమీపంలో రూ.4.80 కోట్ల నిధులతో బనానా ప్రాసెసింగ్ క్లస్టర్ నిర్మితమైంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2023 అక్టోబరు 24వ తేదీ వర్చువల్‌గా ప్రారంభించారు. పూర్తిగా సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కావడంతో ఎక్కువ భాగం నిధులు కేంద్ర ప్రభు త్వం విడుదల చేసింది. మొదట రూ.56లక్షలు, రెండోసారి రూ.90లక్షలు, మూడోసారి రూ.40లక్షలు.. ఇలా పలుమార్లు నిధులు మంజూరు చేసింది. ఇంకా కేంద్రం నుంచి దాదాపు రూ.80లక్షల దాకా రావాల్సి ఉంది. కాగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.32లక్షలు చెల్లించింది. ఈ నిధులతో భవన నిర్మాణాలు, యంత్రాలు అమర్చడం తదితర చిన్నచిన్న పనులు దాదాపు 98శాతం పూర్తయ్యాయి.

బనానా ప్రాసెసింగ్ క్లస్టర్ ప్రారంభమైతే..

రాష్ట్రంలోనే మొట్టమొదటి బనానా క్లస్టర్ పులివెందులదే కావడం విశేషం. ఇక్కడ ఏర్పాటు చేసిన పులివెందుల బనానా ప్రాసెసింగ్ క్లస్టర్ ప్రారంభమైతే అనేక రకాల అరటి ఉత్పత్తులు తయారవుతాయి. అరటి కాయ నుంచి అరటి పౌడర్, చిప్స్, హనీడిప్ బనానా తయారుచేస్తారు. ఆకులు, కాండం నుంచి నార, ప్లేట్లు, జ్యూస్ తయారవుతాయి. దీని వల్ల ప్రత్యక్షంగా 30 మందికి, పరోక్షంగా మరో 500 మంది దాకా ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

ప్రారంభించినా.. తెరుచుకోలేదు

పులివెందుల బనానా ప్రాసెసింగ్ క్లస్టర్‌ను 2023 అక్టోబర్ 24న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన తలుపులు తెరుచుకోలేదు. భవన నిర్మాణం, యంత్రాలు, ఏటీఆర్ సోలార్ గదులు ఇలా అన్నీ ఏర్పాటయ్యాయి. దాదాపు ఒకటిన్నర సంవత్సరాలుగా తలుపులు తెరుచుకోలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.80లక్షలు రావాల్సి ఉండడం, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడంతో బిల్లులు మంజూరులో కొంత జాప్యం జరిగింది. ఇంతలో ఎన్నికల హడావుడి మొదలు కావడంతో పూర్తిగా పక్కనపెట్టేశారు. ఇదిలా ఉండగా సివిల్ పనులు చేసిన కాంట్రా క్టర్‌కు దాదాపు రూ.25 లక్షల బిల్లులు పెండింగ్ ఉన్నట్లు తెలిసింది. దీంతో ఆ కాంట్రా క్టర్ తాళాలు తనవద్దే ఉంచుకున్నట్లు తెలిసింది. దీనిపై వివరణ అడిగేందుకు మార్కె టింగ్‌శాఖ ఏడీని ఆంధ్రజ్యోతి ఫోన్‌లో ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

కూటమి ప్రభుత్వం చొరవ చూపేనా..

దాదాపు 98శాతం పనులు పూర్తై ప్రారంభానికి నోచుకోని పులివెందుల బనానా ప్రాసెసింగ్ క్లస్టర్‌పై కూటమి ప్రభుత్వం చొరవ చూపేనా అని పలువురు రైతులతో పాటు నిరుద్యోగులు, చిరువ్యాపారులు సైతం ఆశగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేకపోవడంతో పలు రకాల బనానా ఉత్పత్తుల కోసం పులివెందుల వైపు చూసే అవకాశం ఉంది. ఇప్పటికే అరటికాయల సీజన్ ప్రారంభమైంది. దేశంలోని పంజాబ్, మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులు దిగు తున్నారు. మొదటి గెల అయిపోతుంది, రెండవ గెలకు ధర తక్కువగా పలుకుతుంది. క్లస్టర్ తెరుచుకుంటే రెండవ గెలను రైతులు క్లస్టర్‌కు విక్రయించే అవకాశాలు ఉన్నాయి. గెలల అనంతరం చెట్టును కూడా క్లస్టర్‌కు ఇచ్చే అవకాశం ఉంటుంది. దీంతో రైతుకు మరింత ఆదాయం చేకూరే అవకాశం ఉంది. కావున కూటమి ప్రభుత్వ చొరవ చూపి ప్రారంభించాలని కోరుతున్నారు.



బనానా ప్రాసెసింగ్ క్లస్టర్‌లో నిరుపయోగంగా ఉన్న యంత్రాలు

జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షకు విశేష స్పందన



పరీక్షను పర్యవేక్షిస్తున్న ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్

కడప రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షకు విశేష స్పందన లభించినట్లు భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు టి.ఈశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సి.సుబ్రమణ్యంలు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు 100 ప్రశ్నలతో కూడిన మల్టిపుల్ చాయిస్ ప్రకారం నిర్వహించిన మోడల్ పరీక్షకు 40 మంది న్యాయవాదులు హాజరయ్యారన్నారు. అభ్యర్థులు పరీక్ష రాయడం పూర్తి కాగానే కీని విడుదల చేసి సరిచూసుకోగా షేక్ ముస్తఫా 86 మార్కులు, సి. రాజ్యలక్ష్మి 84, ఏ రాహుల్ 80 మార్కులతో టాపర్స్‌గా నిలిచారన్నారు. కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రవదన, ఉపాధ్యక్షులు ఉమాదేవి, ట్రెజరర్ సురేష్, స్పోర్ట్స్ సెక్రటరీ చిన్నయ్య ఐఎఎల్ నాయకులు నాగసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటశి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి



అరటి పంటను పరిశీలిస్తున్న ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్

లింగాల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కె టింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్‌కుమార్‌ను రైతులు కోరారు. లింగాలలో శని వారం ఆయన ప్రకృతి వ్యవసాయం ద్వారా అర టి సాగు చేస్తున్న రైతు రామాంజనేయులురెడ్డి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసే అరటి మొక్కలు సరఫరా చేయాలని రైతులు కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులే అరటి మొక్కలు ఉత్పత్తి చేసేలా చర్యలు చేపడుతామని ఆయన తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

సాహిత్య వారసత్వ సంపదను కాపాడాలి



ఉగాది పురస్కారాలు అందుకున్న జిల్లా రచయితలకు సత్కారం

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు ఆది నుంచి సాహిత్యపరంగా గొప్ప పేరుందని, ఆ వారసత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యత మీపైనే ఉందని అతిథులు అన్నారు. శనివారం ఇటీవల ప్రభుత్వం ద్వారా ఉగాది పురస్కారాలు అందుకున్న జిల్లా కవులను ఇంటాక్ సంస్థ స్థానిక మానస సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించింది. సంస్థ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు లయన్ కె.చిన్నపరెడ్డి అధ్యక్షతన యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర్‌రెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాష, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీర సుదర్శన్‌రెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మునిరెడ్డి తదితరులు ఈ సందర్భంగా పురస్కార గ్రహీతల సాహితీ సేవలను కొనియాడారు. అనతరం పురస్కార గ్రహీతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు తమకు లభించిన ఉగాదిపురస్కారాల జ్ఞాపికలను సభికులకు ప్రదర్శించారు. అనంతరం పురస్కార గ్రహీతలు మొగలిచెండు సురేష్ డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ వేంపల్లె షరీఫ్, డాక్టర్ జాన్సి వీరాంజనేయులు తమ మనోభావాలను తెలియజేశారు.

పాల వ్యాపారి నుంచి రూ.12వేలు దోపిడీ



సీఐకి ఫిర్యాదు చేస్తున్న బాధితుడు

చెన్నూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కమలాపురం రోడ్డులో గల మదీనా ఇంజనీరింగ్ కాలేజీ వద్ద శనివారం మధ్యాహ్నం ఓ పాల వ్యాపారిని ద్విచక్ర వాహనంలో అడ్డగించిన ముగ్గురు అతని వద్ద నుంచి రూ.12వేలు దోచుకెళ్లారు. వల్లూరు మండలం గంగాయపల్లెకు చెందిన డి.సుబ్బారెడ్డి అనే వ్యక్తి కడపకు పాలు తీసుకెళ్లి అమ్ముకొని వచ్చేవాడు. ఈ నేపథ్యంలో రోజుమాదిరే శనివారం పాలు అమ్మి ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తుండగా మదీనా కాలేజీ వద్ద కమలాపురం నుంచి కడప వైపు ద్విచక్ర వాహనంలో వెళుతున్న ముగ్గురు యువకులు అడ్డుపడ్డారు. ఆ వెంటనే కొట్టి అతని వద్ద నుంచి రూ.12వేలు దోచుకు న్నారు. బాధితుడు జరిగిన విషయాన్ని సీఐ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి



కమలాపురం రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా రాప్తాడు నగర పంచాయతీ ఆఫీసు సమీపంలో గుర్తు తెలియని ఓ వృద్ధుడు మృతి చెందినట్లు సీఐ రోషన్ తెలిపారు. ఇతను కమలా పురం వాసి అని సమాచారం వచ్చిందని.. గత ఎనిమిది నెలల నుంచి రాప్తాడులో భిక్షాటన చేస్తూ గురువారం చనిపోయినట్లు తెలిసిందన్నారు. ఇతని అడ్రస్ తెలిస్తే సీఐ 9121100529, ఎస్ఐ విద్యాసాగర్ 9121100532 నెంబరుకు సమా చారం ఇవ్వాలన్నారు.

కుక్కల దాడి నుంచి పొడదుప్పిని కాపాడిన గ్రామస్థులు



గ్రామంలోకి వచ్చిన పొడదుప్పి, అడవిలోకి గ్రామస్థులు వదిలేయడంతో పరుగులు తీస్తున్న దృశ్యం

కలసపాడు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అడవి నుంచి గ్రామంలోకి వచ్చిన పొడదుప్పిని శనివారం కుక్కల బారి నుంచి సింగరాయపల్లె గ్రామస్థులు కాపాడారు. గ్రామ సమీపంలోని అడివి నుంచి ఉదయం దుప్పి గ్రామంలోకి రాగా కుక్కలు వెంబడించాయి. గమనించిన గ్రామస్థులు కుక్కల బారి నుంచి రక్షించి అటవీ సిబ్బందికి సమా చారం ఇచ్చారు. పోరుమామిళ్ల ఫారెస్టు రేంజ్ అధికారి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె సెక్షన్ ఆఫీసర్ రమణయ్య, మామి ళ్లపల్లె బీట్ ఆఫీసర్ భారతి, డాగ్‌స్క్వాడ్ అధికారి హసన్ గురయ్య, ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది గ్రామస్థులు కలిసి వాహనంలో ఎక్కించి వా గు సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. దుప్పిని కాపా డిన సింగరాయపల్లె గ్రామస్తులకు అటవీఅధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

సరదాగా ఈతకు వెళ్లిన యువకుడు మృతి



మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు, శివ (ఫైల్‌ఫొటో)

పులివెందుల టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సరదా కోసం ఈతకు వెళ్లిన శివ (30) అనే యువకుడు మృతి చెందిన సంఘటన పులివెందుల మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి పంచాయతీ కుమ్మరాంపల్లి గ్రామానికి చెందిన సుబ్బరాయుడు, బుజ్జమ్మల రెండో కుమారుడు శివ పట్టణంలోని ఎస్వీఎస్ హోం నీడ్స్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఇంటి సమీపంలో ఉన్న కాల్వలో శివ స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత కొట్టే సమయంలో ఫిట్స్ రావడంతో శివ నీటిలో మునిగిపోయాడు. స్నేహితులు గమనించి బయటికి తీసేసరికి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. చేతికొచ్చిన కొడుకు మృతితో వారి కుటుంబం విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

కొత్త పింఛన్ బిల్లును ఉపసంహరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఏకపక్షంగా తీసుకువస్తున్న కొత్త పింఛన్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కడప నగరం ఎస్టీయూ భవన్‌లో జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎస్ఎండీ ఇలియాస్ బాష అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పింఛన్ పెంపుదల అనేది భారత రాజ్యాంగలోని ఆర్టికల్-14లోని ఆదేశాలని, వాటిని ఇపుడు ఉల్లంఘించడం ఎంతమాత్రం సరికాదన్నారు. సీపీఎస్/జీపీఎస్ స్థానంలో ఆమోదయోగ్యమైన పింఛన్ విధానం అమలు చేస్తామన్న ప్రభుత్వ మేనిఫెస్టో హామీని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏఐఎస్టీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ 12లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ పింఛనర్లకు చెల్లించాల్సిన 11వ పీఆర్సీ డీఏ, సరెండర్ లీవ్, సీపీఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి దాదాపు రూ.23వేల కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. వెంటనే చెల్లింపులకు సంబంధించి రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు కె.సురేష్‌బాబు, రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, బాలగంగిరెడ్డి, రషీద్‌ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డి ప్రసంగించారు. సమావేశంలో కడప జిల్లా ఇన్‌చార్జి శివశంకర్ రాష్ట్ర నాయకుల గురుకుమార్, దాదాపీర్, గురుప్రసాద్, రవిశంకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశంచుకోవాలి : ఎమ్మెల్యే మాధవి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, చిత్రంలో ఎమ్మెల్యే మాధవి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ బి.శ్రీనివాసులు- ఎమ్మెల్యేకు సత్కారం

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే వారు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ప్రభుత్వ విప్ కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం కలిగి ఉండాలని సూచించారు. శనివారం కడప నగరం శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఆ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన వార్షికోత్సవ వేడు కలను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో సాంకేతిక పరమైన విద్యను అందివ్వడం అభినందనీయమన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస విద్యాసంస్థలు క్రమశిక్షణతో విద్యను అందించడం సంతోషకరమన్నారు. ఈ విద్యాసంస్థ నుంచి ఎంతోమంది విద్యా ర్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజు, డాక్టర్ యు.మోహన్‌కుమామార్ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సదర్శకులను అలరించాయి.

గురుకుల విద్యాపీఠ్‌లో ఘనంగా ఆన్యువల్ డే




మాట్లాడుతున్న సీఈఓ వివేకానంద, చిత్రంలో వెంకటేశ్వర్లు, నృత్యం చేస్తున్న విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎన్జీఓ కాలనీ గురుకుల విద్యాపీఠ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవీఆర్ విద్యాసంస్థల అధినేత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు కలిగే విధంగా అభివృద్ధి చెందాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా గురువులు సూచించిన మార్గంలో నడవాలన్నారు. సీఈఓ వివేకానంద, డైరెక్టర్ ఎ.వీరకుమారి, డి.పల్లవి, ప్రిన్సిపాల్ మునిచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

విజయవాడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): యువతి అనుమానాస్పద స్థితిలో చనిపోయినట్లుగా విజయవాడ మాచవరం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. విజయవాడ 5వ డివిజన్ ఫిలిమ్ కాలనీలో ఉంటున్న మచ్చ సరస్వతి, చైతన్యలకు ముగ్గురు పిల్లలు. సరస్వతి(36) హెల్ప్ హాస్పటలో డాక్టర్‌గా, భర్త చైతన్య ఆయుర్వేద డాక్టర్‌గా పనిచేస్తున్నారు. సరస్వతి ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటలకు డ్యూటీకి వెళ్లి రాత్రి 8గంటలకు ఇంటికి వస్తారు. సరస్వతి చిన్న కుమారుడిని చూసుకునేందుకు కడప జిల్లా బద్వేలులో ఉంటున్న అక్క కూతురు బెల్లం శరణ్య(19) 3 నెలల నుంచి ఇక్కడే ఉంటోంది. సరస్వతి ప్రతి రోజూ డ్యూటీకి వెళ్లాక సాయంత్రం సమయంలో ఇంటికి ఒకసారి ఫోన్ చేసి మాట్లాడుతుంది. ఇదే క్రమంలో శుక్రవారం సాయంత్రం ఇంటికి ఫోన్ చేయగా శరణ్య స్పందించలేదు. ఫోన్ ఎంతకీ తీయకపోవడంతో ఇంటికి వచ్చి తలుపులు కొట్టినా తీయలేదు. దీంతో చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు పగలకొట్టి లోనికి వెళ్లి చూడగా శరణ్య బెడ్‌రూమ్‌లో చున్నీతో ఫ్యానుకు ఉరేసుకుని ఉంది. 108కి కాల్ చేయగా వారు వచ్చి చూసి అప్పటికే చనిపోయినట్లుగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న మాచవరం సీఐ ప్రకాష్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలు సేకరించారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.



WANTED

★ శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని / వంట పనిచేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph.: 99120 11499, 99120 11899. AJH-003137

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647. AJA- 227128

CHANGE OF NAME & SURNAME

I, UDDANDAPADU REDDEMMA,W/o UDDANDAPADU RAVI (Old name), D.No.2/70-1, Venkata Rajampeta, Utukuru, Rajampet Mandal, Annamayya District, A.P., hearby changed my name & Surname as UDDANDAPU REDDAMMA W/o UDDANDAPU RAVI (New name). AJC-000

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం 9985411183 9985411189

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

అరటి రైతులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే


అనంతరాజుపేటలో దెబ్బతిన్న అరటితోట వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వేకోడూరు,ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): అరటి రైతులను ఆదుకుంటామని జనసేన రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. శనివారం పెనుగాలుల వర్షంతో కూలిపోయిన అరటి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతరాజుపేట, తుంగావాండ్లపల్లె, ఉప్పరపల్లె, బొజ్జావారిపల్లె తదితర ప్రాంతాల్లో గాలులకు అరటి తోటలు ధ్వంసమయ్యాయని,నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. నష్టం వివరాలను ఉద్యాన శాఖ అధికారిణి ఆసియాను అడిగి తెలుసుకున్నారు. నాయకులు ఆకేపాటి సుకుమార్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లె గ్రామంలో ఉన్న జీవనజ్యోతి ఆనందనిలయం ఆశ్రమం వారి ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం తెలిపారు. ఏప్రిల్ 6 నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, ఆసక్తి ఉన్న పరిసర ప్రాంత మహిళలు వినియోగించుకోవాలని తెలిపారు

రాములోరి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

● టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు


కోదండరామాలయంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఒంటిమిట్టలోని కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన కోదండ రాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోవడంతో ప్రభుత్వం తరపున ఉత్సవాలు నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014లో ప్రకటించారని గుర్తు చేశారు. అలాగే ఒంటిమిట్ట చెరువుకు సాగునీరు అందేలా శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశారన్నారు. ఈనెల 11న జరగనున్న సీతారాముల కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేస్తారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, నాయకులు సుబ్రమణ్యం, రోశయ్య, వెంకటరమణ, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

డేంజర్.. యమ డేంజర్

లక్కిరెడ్డిపల్లె మండలంలో చాలా ప్రాంతాలలో ప్రమాదకర మలుపులు ఉన్నాయి. ప్రధానంగా దిన్నెపాడు గ్రామానికి వెళ్లే దారిలో ఉత్తరమేటి దళిత వాడ వద్ద, అలాగే పర్వత రెడ్డిగారిపల్లె నుంచి దిన్నెపాడుకు వెళ్లే దారిన, లక్కిరెడ్డిపల్లె పోలీసుస్టేషన్ వద్ద పెద్ద మలుపులు ఉన్నాయి. ఇక్కడ గతంలో ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా వెంటనే సూచిక బోర్డులు గానీ, స్పీడు బ్రేకర్లు గానీ ఏర్పాటు చేయాలని పలువురు విన్నవిస్తున్నారు.

-లక్కిరెడ్డిపల్లె (ఆంధ్రజ్యోతి)



ఉత్తరమేటి దళితవాడ - క్రిష్ణాపురం మధ్యలో ఉన్న మలుపు


లక్కిరెడ్డిపల్లె పోలీసు స్టేషన్ వద్ద మలుపు

శ్రీరామనవమిని ప్రశాంతంగా జరుపుకోవాలి

రైల్వేకోడూరు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని రైల్వేకోడూరు ఎస్‌ఐ నవీన్‌బాబు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శ్రీరామచంద్రమూర్తి జీవితంలోని ధర్మం, న్యాయం, ప్రేమ, కరుణ గుర్తు చేశారు. వీటిని ప్రజలంతా ఆచరించాలన్నారు. ఏదైనా కార్యక్రమం నిర్వహించాలంటే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు.

ఐకమత్యంగా పండుగ జరుపుకోవాలి

నందలూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : హిందూ ముస్లిం సోదరులు ఐకమత్యంగా ఉండి పండుగలు జరుపుకోవాలని ఇన్‌చార్జి ఎస్‌ఐ మోహన్‌గౌడ్ పేర్కొన్నారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని నందలూరు గ్రామ పంచాయతి బ్రాహ్మణవీధిలోని హిందూ ముస్లింలతో శనివారం పీజ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ పండుగల వేళ ఎటువంటి సమస్యలు సృష్టించరాదని సూచించారు. అనంతరం ఎస్‌ఐని హిందూ ముస్లిం సోదరులు శాలువాతో ఘనంగా సత్కరించారు. హెడ్‌కానిస్టేబుల్ రాజగోపాల్, భాస్కర్, ఎంపీటీసీ సుభాన్, కాంట్రాక్టర్ వెంకటసుబ్బయ్య, మండ్యం నాగరాజు, కొట్టే శ్రీహరి, హిందూ ముస్లింలు పాల్గొన్నారు.

చాందినీ బండ్లకు అనుమతులు తప్పనిసరి: ఎస్‌ఐ

సంబేపల్లె, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి పండుగ, జాతరలకు చాందినీ బండ్లు కట్టేవారు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సంబేపల్లె ఎస్‌ఐ భక్తవత్సలం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి ఊరేగింపు, చాందినీ బండ్ల మెరమణి వంటి కార్యక్రమాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. స్వామి వారి ఊరేగింపులో రికార్డింగ్ డాన్సులు, డీజే లాంటి కార్యక్రమాలకు అనుమతులు లేవన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నేడు సీతారాముల కల్యాణం

రామాపురం, ఏప్రిల్5(ఆంధ్రజ్యోతి):వాడవాడలా సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు తెలిపారు. మండలంలోని నీలకంఠ్రావుపేటలో శ్రీరామనవమి ఉత్సవాలు ఉగాది నుండి నిర్వహిస్తున్నారు. ఎర్రంరెడ్డిగారిపల్లె కోదండ రామాలయంలో మాజీ ఎమ్మెల్యేలు గడికోట మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి దంపతులు కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

పెనగలూరు: సీతారాముల కల్యాణోత్సవం జరిపించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

నేడు పోతన జయంతి వేడుకలు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఒంటిమిట్ట కోదండరామాలయంలో ఆదివారం పోతన జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ తెలిపారు. ప్రతియేడాది శ్రీరామనవమి రోజున ఆలయంలో పోతన జయంతి వేడుకలను నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా కవి సమ్మేళన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మడి నారాయణరెడ్డి, మనోజ్‌కుమార్, భూతపూరి గోపాలకృష్ణ, పార్వతి, డాక్టర్ నీలవేణి తదితరులు పాల్గొంటారు.

నూతన ఎస్‌ఐకి సత్కారం


ఎస్‌ఐని సత్కరించిన టీడీపీ నేతలు

సిద్దవటం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నూతన ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్‌రఫీని టీడీపీ మండల నేతలు శనివారం ఘనంగా సత్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అధ్యక్షతన టీడీపీ ప్రజాప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జి దశరథనాయుడు, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మార్కెట్ చైర్మన్లు మల్లు సంజీవరెడ్డి, సయ్యద్ జవహర్‌బాషా, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నేత డాక్టర్ వీరభద్రుడు, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ బాలిరెడి తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాను అడ్డుకున్న సర్పంచ్

పెనగలూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శింగనమల గ్రామ పంచాయతీ కొత్త శింగనమలలో భూ కబ్జాను గ్రామ సర్పంచ్ ఎర్రి శివయ్య అడ్డుకున్నారు. జగనన్న కాలనీలోని జాగాలను చదును చేసేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వీఆర్వోకు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పనులను నిలిపేశారు. ఎస్‌ఐ రవిప్రకాష్‌రెడ్డిని వివరణ కోరగా పనులు నిలిపివేయించామని తహసీల్దారు అనుమతి మేరకు తదుపరి కార్యక్రమాలు చేపడతామన్నారు.

బాధిత కుటుంబానికి సాయం


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ముక్కా వరలక్ష్మి

రైల్వేకోడూరురూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాధవారం పోడుకు చెందిన నాగేంద్రను ముక్కా ఫౌండేషన్ అధినేత రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి శనివారం రూ.లక్ష అందజేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలిసి బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి చెక్కును అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి కుమార్ రాజు, సుబ్బరామరాజు, తిరుపతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో నడుద్దాం


జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కమాండెంట్ ఆనంద్‌రెడ్డి

రాజంపేట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన బాబు జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో నడుద్దాం అని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. శనివారం పట్టణంలో పలుచోట్ల బాబుజగ్జీవన్‌రామ్ జయతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజంపేట టీడీపీ కార్యాలయంలో జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య, పట్టణ అధ్యక్షుడు డీఆర్ఎల్ మణి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యంనాయుడు, బీసీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మన్నూరు దళితవాడలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మందా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు.

బీజేపీ కార్యాలయంలో...

బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

రైల్వేకోడూరు : దళితుల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడిన మహనీయుడు బాబుజగ్జీవన్‌రామ్ అని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ యువ నాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి అన్నారు. టీడీపీ రైల్వేకోడూరు కార్యాలయంలో బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర మంత్రి, దేశ ఉప ప్రధానిగా సమర్థవంతంగా పనిచేసి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.

సిద్దవటం: మండలంలోని బెటాలియన్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కమాండెంట్ ఆనంద్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ కమాండెమెంట్ డి.నాగేశ్వరప్ప, డి.ప్రసాద్, వెంకటరెడ్డి, ఆర్ఎస్‌ఐలు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె : శ్రమజీవుల సంస్కరణల యోధుడు డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్‌అని తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

రామాపురం: బడుగుల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్‌రామ్ అని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సుండుపల్లె : బడుగుల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్‌రామ్ అని ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు మహదేవ తెలిపారు. ప్రాథమిక వైద్యశాలలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు.

నందలూరు : బాబుజగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, జిల్లా మాజీ మైనార్టీ కార్యదర్శి సయ్యద్ అమీర్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతురాజు మస్తానయ్య,టీడీపీ నేత రాములు అన్నారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

జాతీయస్థాయి సాంకేతిక పోటీల్లో అన్నమాచార్యకు ప్రథమ బహుమతి


విజేతలను అభినందిస్తున్న చొప్పా గంగిరెడ్డి

రాజంపేట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి జిల్లా ఎంబీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక పోటీల్లో అన్నమాచార్య విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈఈఈ విభాగానికి చెందిన ఫైనలియర్ విద్యార్థులు శ్రావణి, చంద్రిక, లహరి, ఫయాజ్‌అహ్మద్ పాల్గొని ప్రాజెక్టు ఎక్స్‌పో విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. విశ్వవిద్యాలయ చాన్సలర్ చొప్పా గంగిరెడ్డి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. విశ్వవిద్యాలయ ప్రాజెక్టు మార్గదర్శకులు శ్రీరాములురెడ్డి, వైస్ చాన్సలర్ సాయిబాబారెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, రిజిస్ట్రార్ మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ ఎస్ఎంవీ నారాయణ, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పద్మలలిత పాల్గొన్నారు.

సాధారణ కాన్పులపై అవగాహన

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్5(ఆంధ్రజ్యోతి): గర్భిణీలకు సాధారణ ప్రసవాలపై గర్భిణులకు స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలోఫర్‌బేగం అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూలివీడు, దేవలంపల్లి, కోనంపేట, రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశావర్కర్లు, ఏఎన్ఎం ఆరోగ్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ ప్రసవం జరిగితే ఒక రోజు లేదా రెండు రోజుల్లోనే తల్లులు ఇంటికి వెళ్లవచ్చునన్నారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు అయ్యేటట్టు తగు ఆహార నియమాలు పాటించాలన్నారు. గర్భవతులు ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి డాక్టర్లు సులోచనరెడ్డి, కీర్తి, నిస్సార్ అహమ్మద్, జీవన్‌కుమార్, భరత్, రెడ్డిక్రిష్ణ, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడు గిరిధర్‌కు సన్మానం


గిరిధర్‌ను అభినందిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

రాజంపేట టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పట్టణం బోయపాలెంకు చెందిన ప్రముఖ చిత్రకారుడు నాయిని గిరిధర్‌ను రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ సత్కరించారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హస్త కళల చిత్రలేఖన ప్రదర్శనలో 500 మంది చిత్రకారులు పాల్గొనగా గిరిధర్ వేసిన చిత్రాలు విశిష్టతను సంతరించుకున్నాయి.

'వక్ఫ్ బిల్లుపై వైసీపీ వైఖరి సరికాదు'

సిద్దవటం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బిల్లుపై వైసీపీ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోందని టీడీపీ రాజంపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు డా క్టర్ వీరభద్రుడు ఆగ్రహం వ్య క్తం చేశారు. శనివారం ఆయన మాధవరంలోని తన స్వగృహంలో మా ట్లాడుతూ వైసీపీ లోక్‌సభలో ఒకలా...రాజ్యసభలో మరోలా మాట్లాడటం వ్యవహరించడం తగదన్నారు. ముస్లిం సామాజిక వర్గం వారి మనోభావాల కోసం టీడీపీ పనిచేస్తోందన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నందలూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సభాభవనంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు మండల ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు మండల ఉన్నతాధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

పిచ్చికుక్క స్వైరవిహారం.. ముగ్గురికి గాయాలు

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని బొంతవారిపల్లె హరిజనవాడ గ్రామంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. ఐదు సంవత్సరాల బాలుడు, మరో ఇద్దరు మహిళలను కరిచింది. వారు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందారు. కుక్కల దాడి ఎక్కువైందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శ్మశాన వాటిక హద్దులు ఏర్పాటుకు సర్వే

సిద్దవటం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : శ్మశాన స్థలం, రహదారి హద్దులు ఏర్పాటుకు శనివారం సర్వే నిర్వహించారు. పెద్దపల్లె గ్రామ సర్పంచ్ కుర్రా చిన్నక్క శివునిపల్లె, మిట్టపల్లెలకు చెందిన శ్మశాన స్థలం అన్యాక్రాంతం చేశారని, సర్వే నిర్వహించాలని తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పెద్దపల్లె రెవెన్యూ, సర్వేనంబరు 116, 117, 118 గ్రామ పంచాయతీ చుట్టుపక్కల ఉన్న భూముల యజమానులకు సర్వే నిర్వహించేందుకు నోటీసులు జారీ చేసి సర్వేయర్ నరేష్ సర్వే నిర్వహించారు.

ధర్నాను జయప్రదం చేయండి

గాలివీడు, ఏప్రిల్5(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఒప్పంద కార్మికుల సమస్యలపై ఏప్రిల్ 7వ తేదీన తిరుపతి సీయండీ కార్యాలయం వద్ద జరగబోవు ధర్నాను నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాయచోటి డివిజన్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు వీ. ఈశ్వరయ్యలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని, కార్మికులందరికీ 2022 పీఆర్సీ అరియర్స్ వెంటనే చెల్లించాలని, ప్రతి సబ్‌స్టేషన్‌లో వాచ్‌మెన్ నియమించాలని, 10 సంవత్సరాల సర్వీస్ ఉన్న వారికి సర్వీస్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పింఛన్ ఇవ్వాలి'



మాట్లాడుతున్న శ్రీనివాసులు

రాయచోటిటౌన్, ఏప్రిల్5(ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు తక్షణం పింఛన్ మంజూరు చేయాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చాలా మంది టీబీ, హెచ్‌ఐవీ, కుష్టు, పెరాలసిస్, డయాలసిస్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సాయం గానీ, ఆసరా గానీ అందకపోవడం బాధాకరమన్నారు. దీర్ఘకాలిక వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే వారికి ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా పింఛన్ మంజూరు చేసి అవసరమైన వారికి ఇంటి నిర్మాణం చేపట్టి, పౌష్టికాహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రాయచోటిటౌన్, ఏప్రిల్5(ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని అమానత్ సేవా సొసైటీ అధ్యక్షుడు షేక్. అతావుల్లా అన్నారు. కలిచర్ల గ్రామానికి చెందిన మహబూబ్ బాషా అనే వృద్ధుడు అనీమియాతో బాధపడుతూ శనివారం ఏ పాజిటీవ్ రక్తం అత్యవసరం అని వైద్యులు చెప్పడంతో రోగి కుటుంబ సభ్యులు అతావుల్లాను సంప్రదించారు. ఆయన వెంటనే హీబా బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు మయాన మహమ్మద్‌అలీకి తెలియజేసి షఫి చేత శ్రీదీప బ్లడ్ బ్యాంక్ రక్తదానం చేయించారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు అధికారులకు, రైల్వేకోడూరు మండలప్రజలకు
శ్రీరామనవమి శుభాకాంక్షలు
ప్రొ.: కె.శంకరయ్య Trade Union Leader
శ్రీ దుర్గ ఇంజనీరింగ్ వర్క్స్
అయ్యప్పస్వామి గుడి ఎదురుగా, రైల్వేకోడూరు

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం


మాధవరం వడ్డెపల్లిలో బోరును ప్రారంభిస్తున్న మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్5(ఆంధ్రజ్యోతి): రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన రాయచోటి మండల పరిధిలోని మాధవరం వడ్డెపల్లెలో నీటి సమస్య పరిష్కారానికి బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మాధవరం వడ్డెపల్లి ప్రజలు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డికి గజమాలతో ఘనస్వాగతం పలికారు.

సాధారణ పరీక్షల నిర్వహణకు సమాయత్తం



పెనగలూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సోమవారం నుంచి సాధారణ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ సిబ్బంది సమాయత్తమవుతున్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రానికి శుక్రవారం రాత్రి 6, 7, 8, 9 తరగతుల ప్రశ్నపత్రాలు చేరుకున్నాయి. విద్యావనరుల కేంద్రం సిబ్బంది శనివారం తరగతులు, పాఠ్యాంశాలవారిగా ప్రశ్నపత్రాలను ట్రంకుపెట్టెలో భద్రపరిచారు. సోమవారం నుంచి పాఠశాలల యాజమాన్యం ప్రశ్నపత్రాలను తీసుకెళ్లి పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల అనంతరం ఈనెల 24 నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్నట్లు ఎంఈవో-1 గిరివరదయ్య, ఎంఈవో-2 నాగ సుబ్బరాయుడు తెలిపారు.

గుర్తింపు కార్డుతో కార్యకర్తకు భరోసా


సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

గాలివీడు, ఏప్రిల్5(ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ భరోసా లభిస్తుందని పూలుకుంట సర్పంచ్ పార్థసారధిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పూలుకుంట, బోరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీల్లో టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. సభ్యత్వం కలిగిన కార్యకర్తలు ప్రమాదానికి గురైతే వారికి ఐదు లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. బూత్ ఏజెంట్ నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, భూత్ ఇన్‌చార్జిలు టోపీవలిసాహెబ్, శివశంకర్, మురార్జీ, ఫీల్డ్ అసిస్టెంట్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రారంభోత్సవం | జన్మదిన శుభాకాంక్షలు | ప్రమాణస్వీకారం | వివాహ మహోత్సవం | ఉద్యోగ విరమణ | విదేశీయానం | స్వదేశాగమనం
ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి, అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందుబాటులో ఉన్నారు సంప్రదించండి.
పొలిటికల్ యాడ్స్ | షష్టిపూర్తి మహోత్సవం | సినిమా యాడ్స్ | శ్రద్ధాంజలి | లీగల్ యాడ్స్ | ప్రభుత్వ ప్రకటనలు | క్లాసిఫైడ్స్
ప్రకటనలపై జి.యస్.టి. 5% అదనం
యూనిట్ కార్యాలయం
సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె చెన్నూరు మండలం, కడప.
Cell: 9985411183, 9985411193, 9985411189.
ప్రాంతీయ కార్యాలయాలు :
కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134
కమలాపురం : 9985411183 ప్రొద్దుటూరు : 9985921354, పులివెందుల : 9985411183
జమ్మలమడుగు : 9985401296 మైదుకూరు : 7989603861 రాజంపేట : 9985411193
రాయచోటి: 9985411193 బద్వేలు : 9985921375 కోడూరు : 9985411193

టన్నెల్ @ హంద్రీ-నీవా..!



మదనపల్లె మండలం కాట్లాటపల్లె వద్ద బూమర్‌తో టన్నెల్ తవ్వకం (ఫైల్)

- రక్షణ నుంచి నీటి సరఫరా వరకూ..!
- సులభతరమైన సొరంగం తవ్వకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు ప్రాజెక్టులు
- జలయజ్ఞంతో మొదలై.. ప్రజలకు చేరువై...


మదనపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాజుల కాలంలో శత్రువుల నుంచి రక్షణ కోసం, జైళ్లలో ఖైదీలు తప్పించుకోవడానికి ఏర్పాటు చేసుకునే టన్నెల్ (సొరంగం) వ్యవస్థ ప్రస్తుతం సాధారణమైంది. కాలక్రమేణా అది రవాణా రంగానికి అటు నుంచి మరింత విస్తరించి నీటి సరఫరాకు ఉపయోగపడుతోంది. కాలువలు తవ్వడానికి వీలులేని కొండలు, గుట్టల్లో టన్నెల్ ఏర్పాటు చేసి వాటి ద్వారా నీరు తరలిస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2005లో జలయజ్ఞం పనుల్లో భాగంగా మొదలైన టన్నెల్ వ్యవస్థ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2016లో మదనపల్లె, పెద్దమండ్యం, గుడుపల్లె మండలాల్లో హంద్రీ-నీవా పనులతో ప్రజలకు పరిచయమైంది. తాజాగా శ్రీశైలం ఎస్‌ఎల్‌బీసీలో ఇటీవల జరిగిన ప్రమాదం నేపథ్యంలో టన్నెల్‌పై మరోసారి ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. టన్నెల్ అంటే ఏంటి? దీనిని ఎలా తవ్వుతారు..? అందులో వచ్చిన మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశీలనాత్మక కథనం.

సొరంగం ప్రతిపాదన ఎప్పుడంటే ?

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో హంద్రీ-నీవా పనుల్లో సొరంగం పనులు కీలక భూమిక పోషించాయి. కాలువను 20 మీటర్ల నుంచి 30 మీటర్ల లోతు వరకు మాత్రమే తవ్వగలరు. మరింత లోతు వెళ్లాల్సి వస్తే టన్నెల్ తవ్వడానికి అయ్యే ఖర్చు కంటే ఎక్కువ, క్లిష్టతరం కూడా. మరోవైపు కాలువ.. కొండలు, గుట్టలను చుట్టేయాల్సి వచ్చే సందర్భంలో సొరంగం ప్రతిపాదనకు వెళతారు. పెద్దమండ్యం మండలం సి.గొల్లపల్లె వద్ద ప్రధాన కాలువ, మదనపల్లె మండలం కాట్లాటపల్లె, రామిరెడ్డిగారిపల్లె వద్ద పుంగనూరు బ్రాంచి కెనాల్, గుడుపల్లె వద్ద కుప్పం బ్రాంచ్ కెనాల్‌పై వీటిని చేపట్టారు.



సొరంగం లోపలి భాగం (ఫైల్)



సొరంగం నుంచి రాళ్లు, మట్టిని బయటకు తరలిస్తున్న టిప్పర్లు (ఫైల్)

అక్షాంశం-రేఖాంశంతో దిశ నిర్ణయం

సొరంగ మార్గాన్ని అక్షాంశం-రేఖాంశం ఆధారంగా కచ్చితంగా నిర్ణయిస్తారు. టన్నెల్‌ను ఎంట్రెన్స్, ఎగ్జిట్ రెండు వైపుల నుంచీ తవ్వకం మొదలు పెడతారు. రెండు వైపుల నుంచి తవ్వే రాళ్లు, మట్టిని బయటకు తీసుకురావడానికి అనుకూలంగా ఆడిట్ పాయింట్‌ను నిర్ణయిస్తారు. కంపాస్ ఆధారంగా ఉత్తర ధ్రువంలో ప్రారంభ మార్గం 11 డిగ్రీల కోణంలో ఉంటే..రెండో వైపు ఎగ్జిట్ మార్గంలో 191 డిగ్రీల కోణంలో ఉండే విధంగా రూపొందిస్తారు. ఇందులో ఒక డిగ్రీ వ్యత్యాసం వచ్చినా..రెండు వైపుల నుంచి వెళ్లే సొరంగ మార్గాలు కలుసుకోవు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇంజనీర్లు టన్నెల్ వెళ్లే మార్గాన్ని దిశలో ఏమాత్రం తేడా లేకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

రాయి పటిష్టతకు పరీక్షలు

టన్నెల్ తవ్వే ముందు కొండ, గుట్టలోని రాయి స్థితిని అంచనా వేయడానికి జియాలజిస్టులు కొన్ని పరీక్షలు నిర్వహిస్తారు. బోర్లు, ఎలక్ట్రిక్ పద్ధతిలో రాయి, మట్టి నమూనాలు సేకరించి పటిష్టతను నిర్ధారించి సొరంగం తవ్వకం మొదలు పెడతారు. ఇందులో రాయిని వెరీగుడ్, గుడ్, ఫెయిర్, పూర్, వెరీపూర్ అనే విభాగాలుగా నిర్ణయిస్తారు. పనులు ప్రారంభం అయ్యాక.. ఇందులో ఏ రకం రాయి, మట్టి వచ్చినా..దానికి అనుగుణమైన సాంకేతిక పద్ధతులను అనుసరిస్తారు. ఇందులో గుడ్ రకం రాయిలో టన్నెల్ తవ్వకానికి అయ్యే ఖర్చుతో పోలిస్తే..ఫెయిర్‌కు రెట్టింపు ఖర్చు, తర్వాత పూర్‌కు, వెరీపూర్ స్థాయికి వెళ్లే సరికి ఎనిమిది రెట్లు ఖర్చు అవుతుందని అంచనా. అంటే రాయి, మట్టి బలహీనమయ్యే కొద్దీ..సమయం, ఖర్చు రెట్టింపు అవుతుంది.

టన్నెల్ తవ్వకం ఇలా..!

టన్నెల్‌ను గతంలో గడ్డపారలతో వడ్డెరలు, నైపుణ్యం గల కూలీలు మాన్యువల్‌గా తవ్వుతుండగా, తర్వాత కాలంలో డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పద్ధతులు అనుసరించారు. ప్రస్తుతం ఆ వ్యవస్థలో పలు రకాల ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో బూమర్, బోరింగ్ యంత్రాలతో సొరంగాలు తవ్వుతున్నారు. సొరంగాన్ని మాన్యువల్‌గా తవ్వడం ఒక పద్ధతి అయితే, రిగ్గులతో రంధ్రాలు పెట్టి పేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ చేయడం రెండోరకం. బూమర్‌తో నిర్దేశిత సర్కిల్‌లో రంధ్రాలు పెట్టడం మూడో మార్గమైతే.. టన్నెల్ నిర్దేశిత ప్రాంతం మొత్తం ఒకేసారి బోరింగ్ మిషన్‌తో (బోర్ డ్రిల్లింగ్ బిట్ తరహాలో) తవ్వడం నాలుగో పద్ధతి. ఆరు కంపార్ట్‌మెంట్లతో కూడిన రైలు లాంటి పరికరం ఇది. రూ.కోట్లు విలువ చేసే ఈ యంత్రాన్ని ప్రకాశం జిల్లా వెలుగొండ ప్రాజెక్టు సొరంగం పనుల్లో ఉపయోగించారు. దీనిని తిరిగి వెనక్కి తీసుకునే అవకాశం ఉండదు. అందులోనే వదిలేస్తారు.

ఏడు రోజులు నిలిస్తేనే ముందుకు..!

తవ్విన టన్నెల్ కూలకుండా ఎన్ని రోజులు ఉంటుందనే దానిపైనే తవ్వకం కొనసాగింపు ఆధారపడి ఉంటుంది. కనీసం ఏడు రోజులు నిలిచి ఉంటుందని నిపుణులు నిర్ధారించాకే పనులు కొనసాగిస్తారు. టన్నెల్ కూలిపోకుండాతీసుకునే చర్యలకే కనీసం ఏడు రోజుల సమయం పడుతుంది. అంతకంటే తక్కువ లైఫ్ ఉన్న టన్నెల్‌లోకి వెళ్లరు. అర్ధచంద్రాకారంలో ఉన్న టన్నెల్ చుట్టూ రిబ్బులు ఏర్పాటు చేసి (ఇనుప ప్లేట్లు), ఇతర సాంకేతిక పద్ధతుల్లో దానిని స్థిరీకరించిన తర్వాతే పనులు ప్రారంభిస్తారు. ఒకవేళ మధ్యలో ఎక్కడైనా టన్నెల్ కూలితే.. దాని పునరుద్ధరణకు ఎక్కువ సమయంతో పాటు, 20 రెట్లు అధికంగా ఖర్చు అవుతుందని అంచనా.

కార్మికులకు నమ్మకం కలిగించాకే..!

కార్మికులు పనిచేయడానికి వెళ్లే ముందు టన్నెల్ సామర్థ్యాన్ని ఇంజనీర్లు పరీక్షిస్తారు. టన్నెల్ పైభాగాన్ని సుత్తితో కొడుతూ శబ్దాన్ని అంచనా వేస్తూ.. పై పొరల దృఢత్వాన్ని నిర్ధారిస్తారు. పైభాగం నుంచి రాళ్లు, మట్టి పెళ్లలు పడే అవకాశం లేదని నిర్ధారించుకున్నాకే.. కార్మికులంతా లోనికి ప్రవేశిస్తారు. ఎక్కడైనా..పెచ్చులు ఊడి పడే అవకాశముందని గుర్తిస్తే.. రాతి పొరలను కలుపుతూ డ్రిల్లింగ్ వేసి నట్ అండ్ బోల్టుతో లూజ్ మట్టి, పెచ్చులు పడకుండా కుట్టేస్తారు. తమకు భయం లేదని నిర్ధారించుకున్న తర్వాతే ఇంజనీర్లు, కార్మికులు హెల్మెట్ ధరించి సొరంగంలోకి ప్రవేశిస్తారు.



సొరంగంలోని బ్లాస్టింగ్ పొగ, గాలిని బయటకు పంపే బెలూన్ (ఫైల్)

6.50 మీటర్ల వ్యాసంతో టన్నెల్ తవ్వకం

నీటి ప్రవాహాన్ని బట్టి సొరంగాన్ని 6.50-7.0 మీటర్ల వ్యాసంతో తవ్వుతారు. బూమర్‌తో 3 మీటర్ల లోతు రంధ్రాలు చేసి, అందులో పేలుడు పదార్థం నింపి పేలుస్తారు. అడుగు గ్యాప్‌తో టన్నెల్ చుట్టూ రంధ్రాలు పెడతారు. మొదట పైభాగంలోని రౌండ్‌లను, తర్వాత 40 మి.లి.సెకన్ల వ్యవధిలో మధ్యభాగంలోని రంధ్రాల్లో జిలెటిన్ స్టిక్స్ పేలుస్తారు. మొదటి పేలుడుకు టన్నెల్ సర్కిల్ వెంబడి గ్యాప్ ఏర్పడగా, మధ్య పేలుడుతో మొత్తం రాయి, మట్టి శిథిలాలు కింద పడిపోయి సొరంగం ఆకృతి ఏర్పడుతుంది. తర్వాత పేల్చిన రాళ్లు, మట్టిని ఎక్స్‌కవేటర్‌తో తొలగించి టిప్పర్లతో బయటకు తెస్తారు. అదే బోరింగ్ మిషన్ పద్ధతిలో రైలు వెనుక ఉన్న ట్రాలీలతో బయటకు తెస్తారు.

హంద్రీ-నీవాపై మూడు చోట్ల తవ్వకం

మదనపల్లె మండలం కాట్లాటపల్లె వద్ద 2 కి.మీ. తవ్వగా, పెద్దమండ్యం మండలం సి.గొల్లపల్లె వద్ద ప్రతిపాదించిన అయిదు కి.మీ.లలో 1.50 కి.మీ. వద్ద కూలిపోయింది. కుప్పం బ్రాంచి కెనాల్‌లో 400 మీటర్లు తవ్వారు. వీటిని 6.50 మీటర్ల వ్యాసంతో, బ్లాస్టింగ్ పద్ధతిలో పూర్తి చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రాజెక్టు రూపకల్పనలో ఇవి లేకపోయినా.. తర్వాత ప్రతిపాదించారు. అక్కడ కాలువలను తవ్వి కొండలు, గుట్టలను చుట్టేయడం కంటే సొరంగమే మేలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా కుప్పం బ్రాంచి కెనాల్‌పై గుడుపల్లె మండలం యామగానిపల్లె వద్ద 4 కి.మీ.. కొండ చుట్టూ కాలువ తవ్వాల్సి రావడంతో 400 మీటర్లు కొండలో సొరంగం తవ్వారు. ఇందులో కాలువ తవ్వకానికి రూ.6 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయగా, తర్వాత రూ.2 కోట్లతో టన్నెల్ పూర్తి చేశారు.

విష వాయువులు బయటకు..!

టన్నెల్‌లో బ్లాస్టింగ్ ద్వారా వెలువడే విషవాయువులను బయటకు పంపడానికి బెలూన్, యంత్రాల సాయంతో గాలిని లోపలికి పంపుతారు. బెలూన్ వెంబడి గాలి లోనికి వెళితే, అక్కడి విషవాయువులు గాలితో కలిసి టన్నెల్ గుండా బయటకు వస్తాయి. ఈ ప్రక్రియ జరగడానికి కనీసం రెండు గంటల సమయం పడుతుంది. రోజువారీ బూమర్‌తో 4 గంటలు పనిచేస్తే.. వాటిని పేల్చడానికి 2 గంటలు తీసుకుంటుంది. బ్లాస్టింగ్ తర్వాత శిథిలాలను టిప్పర్ల ద్వారా బయటకు పంపడానికి మరో 2 గంటలు పడుతుంది. రోజూ రెండు బ్యాచ్‌లుగా పనిచేసే ఇంజనీర్లు, కార్మికులు ఆ సమయంలో సొరంగంలో మరోవైపు నుంచి పనిచేస్తుంటారు.

నీరు పల్లమెరుగనే నానుడికి నీళ్లొదిలాం..



ఎంతసేపు గ్రావిటీ ద్వారానే నీళ్లను తీసుకెళ్లాలనే నియమానికి నీళ్లొదిలాం. నీటిని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చనే సిద్ధాంతంతో లిఫ్ట్ సిస్టంను ప్రతిపాదించాం. ఆ తర్వాత టన్నెల్‌కు వెళ్లాం. అంతకు ముందు నంద్యాల-గిద్దలూరు మధ్య రైల్వే టన్నెల్‌ను అప్పట్లో గొప్పగా చెప్పుకునేవారు. దీనిని బ్రిటిష్ హయాంలో తవ్వారు. ఆ తర్వాత సాగునీటి రంగంలో మొదటగా నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌లో 1960లో తవ్వారు. ఏపీలో హంద్రీ-నీవా రాకతో ఈపీసీ పద్ధతిలో టన్నెల్ చేయగలం అనే ధైర్యం వచ్చింది. మట్టిలో కంటే రాతి నేలల్లో సొరంగం తవ్వడం సులభం. పటిష్టంగా ఉంటుంది. హంద్రీ-నీవాలో నాలుగు మీటర్ల వెడల్పు సరిపోయినా.. ఆరు మీటర్లు తవ్వాల్సి వచ్చింది. అంత చిన్న సైజులో యంత్రాలు అందుబాటులో ఉండవు. ఉన్నా..ఖరీదైనవి. ఒకప్పుడు సొరంగం తవ్వకాల్లో నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు జర్మనీ, రష్యా, ఫ్రాన్స్ దేశాలకే పరిమితం కాగా, ప్రస్తుతం వారు రాష్ట్రంలోనూ ఉన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఇతర దేశాల నిపుణులే సొరంగాల పనులు చేయగా, హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టుల్లో మేమే వాటిని ప్రతిపాదించాం.

-ఆర్.మురళీనాథ్‌రెడ్డి, హంద్రీ-నీవా, రిటైర్డ్ సీఈ, వెలుగొండ.

మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్పీ



డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మహనీయుల త్యాగాలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం ఆయన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. బాబుజగ్జీవన్‌రామ్ దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆదర్శనేత అని, మంచి నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్మరణీయుడయ్యారన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి, ఏఆర్ ఆర్‌ఐలు వీజే రామకృష్ణ, ఎం.పెద్దయ్య, మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శంకరమల్లయ్య, రెడ్‌శ్యాండిల్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ మధు, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- డిప్యూటీ సీఎం ఓఎస్డీ మధుసూదన్

తంబళ్లపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కోటకొండ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఓఎస్డీ, విజయవాడ ఆర్డీవో మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్వగ్రామమైన తంబళ్లపల్లె మండలం కోటకొండకు వచ్చారు. ఈ సందర్భంగా కోటకొండ సచివాలయంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, స్థానికులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో హైస్కూలు భవనంతో పాటు పలు చోట్ల సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాలు చేపట్టాలని, ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలాలు మంజూరు చేయాలని, నూతన పింఛన్లు ఇవ్వాలని తదితర సమస్యలను స్థానికులు ఓఎస్డీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆయా శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. కాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓఎస్డీగా నియమితులైన తర్వాత తొలిసారి స్వగ్రామానికి వచ్చిన మధుసూదన్‌కు ప్రజలు, కుటుంబసభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఏపీవో అంజినప్ప, ఎంఈవో త్యాగరాజు, ఈవోఆర్డీ దిలీప్‌కుమార్‌నాయక్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం ఓఎస్డీ మధుసూదన్

జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యుల ఎంపిక కోసం..
ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు

- కమిటీలో వైవీయూ మహిళా ప్రొఫెసర్‌కు అవకాశం

కలికిరి/కడపఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాయచోటిలో ఏర్పాటు కానున్న జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులను ఎంపిక చేసేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటితో పాటు రాష్ట్రంలోని మిగతా 13 కొత్త జిల్లా కేంద్రాల్లో జువైనల్ జస్టిస్ బోర్డులు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు బోర్డులో చైర్మన్, సభ్యుల పదవుల కోసం ఆసక్తి ఉన్నవారు ఈ నెల 9వ తేదీలోగా దరఖాస్తు పంపుకోవాలని కోరుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ బోర్డుకు అర్హులైన చైర్మన్, సభ్యులను ఎంపిక చేయడానికి తాజాగా ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి యు.దుర్గాప్రసాదరావును నియమించారు. ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా ఆ శాఖ కార్యదర్శి వ్యవహరించనున్నారు. సభ్యులుగా తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వి.లలితకుమారి, కడప యోగివేమన వర్శిటీ సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లలిత, ఏపీ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతితో పాటు ఒక యునిసెఫ్ ప్రతినిధి, సౌత్ రీజినల్ రీసోర్స్ సెంటర్ ఫర్ చిల్డ్రన్ ఇండియా ఫౌండేషన్ నుంచి మరో ప్రతినిధితో ఈ ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. మూడేళ్ల పాటు ఈ కమిటీ కార్యకలాపాల్లో పాల్గొంటుందని పేర్కొంటూ రాష్ట్ర స్త్రీ, బాలల, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి ఆదేశాలు జారీ చేశారు.

పార్టీ బలంగా ఉంటేనే మనం బలంగా ఉంటాం

- ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి



టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కిశోర్‌కుమార్ రెడ్డి

కలికిరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతమై ప్రజల్లో విశ్వసనీయత పొందితేనే మనమంతా బలంగా వుంటామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో అంతా కలిసికట్టుగా వుంటూ పార్టీ నిర్మాణాత్మకంగా బలపడేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో శనివారం నగరిపల్లెలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చేసిన అరాచకాలను, అందుకు ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను గుణపాఠంగా స్వీకరించాలని సూచించారు. భూ కబ్జాలకు, దందాలకు పాల్పడితే సమర్థించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆ దారిలో వున్నవారు సరిదిద్దుకోవాలన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి మన వద్దకు వచ్చేవారు 10 శాతం మంది మాత్రమే వుంటారని, మరో 90 శాతం మంది మనం చేసే పనులను నిశ్శబ్దంగా గమనిస్తుంటారని, ఎన్నికల్లో వారు తీర్పుతో సమాధానం చెబుతారన్నారు. వాల్మీకిపురంలో గత పదిహేనేళ్లుగా అర్ధంతరంగా ఆగిపోయిన జైలు, అగ్నిమాపక కేంద్రాల భవనాలు తొందరలో పూర్తవుతాయన్నారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరించని అధికారులు అవసరం లేదని, అలాంటి వారిని గుర్తించి సాగనంపాల్సి వుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికలు చట్టబద్ధంగా జరుగుతాయని, నాయకులు ఇప్పటి నుంచే ప్రజలతో మమేకం కావాలని సూచించారు. సమావేశం అనంతరం పీలేరు, కలికిరి, వాల్మీకిపురం మార్కెట్ కమిటీలకు తాజాగా నియామకాలు పొందిన చైర్మన్లు పురం రామ్మూర్తి, మాలతి, కోసూరి చంద్రమౌళిలతో పాటు డైరెక్టర్లను సన్మానించారు.

ఏపీజేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

మదనపల్లెఅర్బన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్జీవో హోంలో శనివారం ఏపీజేఏసీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో మదనపల్లె డివిజన్ చైర్మన్‌గా నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీగా మధుసూదన, కోశాధికారిగా రెడ్డిశేఖర్ ఎన్నికయ్యారు. అలాగే కో-చైర్మన్లుగా రవిప్రకాష్, విజయకుమార్, నరసింహులు, విజయ్‌కుమార్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు కార్యవర్గ సభ్యులుగా హేమలత, అశోక్, రామచంద్రారెడ్డి, రమాదేవి, సుధాకర్, మోహన్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, శేఖర్‌రెడ్డి, గిరివర్ధన్‌నాయుడు, చిన్నప్ప, గాలి రవీంద్ర, విద్యాధరరావు, రవినాయక్, మోహన్, నాగరాజ, ఆనందరెడ్డి, వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సుమారు 32 ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యయ, పెన్షనర్ల, కార్మిక సమస్యలపై ప్రాతినిధ్యం వహించి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

సౌమ్యనాథస్వామి ఆలయ నిర్వహణకు టీటీడీ నిధులు

కలికిరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం నిర్వహణకు, జీతాల చెల్లింపులకు నిధులు విడుదల చేయడానికి టీటీడీకి అనుమతిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీటీడీ స్వాధీనంలో ఉన్న ఈ ఆలయం నిర్వహణ, సిబ్బంది జీతాల కోసం ఇతర 32 ఆలయాలకు చెల్లిస్తున్న నియమాల మేరకు నిధులు విడుదల చేయడం కోసం టీటీడీ ప్రభుత్వ అనుమతి కోరింది. ఈ మేరకు టీటీడీకి అనుమతిస్తూ దేవదాయ శాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు.

ఈతకు వెళ్లి యువకుడి మృతి



శ్రీనివాసులు (ఫైల్‌ఫొటో)

సిద్దవటం/ఒంటిమిట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం మండలంలోని ముమ్మడిగుంటపల్లె గ్రామంలో శనివారం మధ్యాహ్నం బావిలో తోటి విద్యార్థులతో ఈతాడుతూ ఒంటిమిట్ట మండలం పి.కొత్తపల్లె గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీనివాసులు (16) అనే బాలుడు ప్రమాదవశాత్తూ మృతిచెందినట్లు గ్రామస్థులు తెలియజేశారు. ఈ విషయమై స్థానిక ఎస్‌ఐ మహ్మద్‌షరీఫ్‌ను వివరణ కోరగా తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. కాగా శ్రీనివాసులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాశాడు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు మృతదేహానికి నివాళులర్పించారు.

అంతర జిల్లా దొంగలు అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ కొండయ్యనాయుడు

మదనపల్లెఅర్బన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లా దొంగలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ కొండయ్యనాయుడు తెలిపారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లా గూడురు మండలం చనగొండ్ల గ్రామానికి చెందిన మాదిగ దావీద్ కుమారుడు మాదిగ జార్జి (26) గుజిరీ వ్యాపారం నిర్వహిస్తూ జీవిస్తున్నాడని, అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం భైరవ గుట్ట గ్రామానికి చెందిన రమణ కుమారుడు రెడ్డిశేఖర్ (23) మోల్డింగ్ కమ్మీపని చేస్తు జీవిస్తున్నాడని తెలిపారు. వీరు ఇరువురు ఒక్కటై కురబలకోట మండలం అంగళ్లు, మదనపల్లె మండలం, సీటీఎం తదితర ప్రాంతాల్లో షాపు రూముల షట్టర్లు కట్ చేసి దొంగతానాలకు పాల్పడేవారని తెలిపారు. రాబడిన సమాచారం మేరకు ముదివేడు ఎస్‌ఐ దిలీప్‌కుమార్, జిల్లా క్రైమ్‌పార్టీ సిబ్బంది కలిసి శనివారం కడప-మదనపల్లెరోడ్ కడపక్రాస్ వద్ద నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి టీవీ, ల్యాప్‌ట్యాప్, 50 కేజీల కాపర్ వైరు, రెండు టేబుల్ ఫ్యాన్లు రికవరీ చేశామన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

వ్యక్తిపై దాడి.. ముగ్గురిపై కేసు నమోదు

కలకడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని నవాబ్‌పేట పంచాయతీ మండెంవారిపల్లెకు చెందిన రవీంద్రనాథ్‌రెడ్డిపై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. రవీంద్రనాథ్‌రెడ్డి ఇంటికి సమీపంలోనే మునిరెడ్డి ఉంటున్నాడన్నారు. రవీంద్రనాథ్‌రెడ్డి, అదే గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డితో ఆర్థిక లావాదేవీల విషయంగా వాదించుకున్నారు. ఈ క్రమంలో తమను ఉద్దేశించి మాట్లాడారంటూ మునిరెడ్డి, అతని భార్య రాణి, కుమారుడు ముఖేష్‌రెడ్డి కలిసి రవీంద్రనాథ్‌రెడ్డిపై దాడి చేసి గాయపరచినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు హెచ్‌సీ తెలిపారు.

ఐటీడీపీ నేతకు ఆర్థిక సాయం

మదనపల్లెఅర్బన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పుంగనూరు నియోజకవర్గం టీడీపీ యువనేత దొమ్మలపాటి నగేష్ బాబు (ఆర్‌వీటి బాబు) మరోసారి దాతృత్వం చాటుకున్నారు. అప్పుల బాధ తాళలేక నాలుగురోజుల క్రితం మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెకు చెందిన ఐటీడీపీ ఉపాధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆర్‌వీటి బాబు వెంటనే రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ చెక్కును జిల్లా చేనేత విభాగం టీడీపీ అధ్యక్షుడు బొమ్మిశెట్టిపురుషోత్తం చేతుల మీదుగా వెంకటేష్ భార్యకు అందించారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశీ, శ్రీరామ్, ముంబై దుర్గా, మహబూబ్‌ఖాన్, మోహన్ నాయుడు, అనిల్, రెడ్డిశేఖర్ నాయుడు, లోకేష్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం



పులివెందుల వద్ద ప్రారంభానికి నోచుకోని బనానా ప్రాసెసింగ్ క్లస్టర్

అరటి రైతులు ఇప్పటి వరకు కాయలతోనే ఆదాయం ఆర్జించేవారు. కాయలతోనే కాదు అరటిచెట్లు కాండం, ఆకులు కూడా వారికి ఆదాయవనరుగా మారే అవకాశం ఉంది. అలాగే నిరుద్యోగ యువత, చిరువ్యాపారులకు కూడా ఉపాధి దొరుకుతుంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే మొట్టమొదటిగా పులివెందులలో బనానా ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేసింది. దీన్ని గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభం కూడా చేశారు. ఆ తరువాత అటు వైపు చూడలేదు. దీంతో క్లస్టర్ తలుపులు తెరుచుకోలేదు. ఉత్పత్తులు జరగడం లేదు. దీనిపై కూటమి ప్రభుత్వం అయినా స్పందిస్తుందా అని ఎదురు చూపులు చూస్తున్నారు.

బనానా ప్రాసెసింగ్.. జరిగేనా...!

- రూ.4.80 కోట్లతో క్లస్టర్ ఏర్పాటు
- ప్రత్యక్షంగా 30, పరోక్షంగా 500 మందికి ఉపాధి
- ప్రారంభించినా.. ఉత్పత్తులకు నోచుకోని వైనం
- కూటమి ప్రభుత్వం దృష్టిసారించేనా

పులివెందుల రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామ సమీపంలో రూ.4.80 కోట్ల నిధులతో బనానా ప్రాసెసింగ్ క్లస్టర్ నిర్మితమైంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2023 అక్టోబరు 24వ తేదీ వర్చువల్‌గా ప్రారంభించారు. పూర్తిగా సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కావడంతో ఎక్కువ భాగం నిధులు కేంద్ర ప్రభు త్వం విడుదల చేసింది. మొదట రూ.56లక్షలు, రెండోసారి రూ.90లక్షలు, మూడోసారి రూ.40లక్షలు.. ఇలా పలుమార్లు నిధులు మంజూరు చేసింది. ఇంకా కేంద్రం నుంచి దాదాపు రూ.80లక్షల దాకా రావాల్సి ఉంది. కాగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.32లక్షలు చెల్లించింది. ఈ నిధులతో భవన నిర్మాణాలు, యంత్రాలు అమర్చడం తదితర చిన్నచిన్న పనులు దాదాపు 98శాతం పూర్తయ్యాయి.

బనానా ప్రాసెసింగ్ క్లస్టర్ ప్రారంభమైతే..

రాష్ట్రంలోనే మొట్టమొదటి బనానా క్లస్టర్ పులివెందులదే కావడం విశేషం. ఇక్కడ ఏర్పాటు చేసిన పులివెందుల బనానా ప్రాసెసింగ్ క్లస్టర్ ప్రారంభమైతే అనేక రకాల అరటి ఉత్పత్తులు తయారవుతాయి. అరటి కాయ నుంచి అరటి పౌడర్, చిప్స్, హనీడిప్డ్ బనానా తయారుచేస్తారు. ఆకులు, కాండం నుంచి నార, ప్లేట్లు, జ్యూస్ తయారవుతాయి. దీని వల్ల ప్రత్యక్షంగా 30 మందికి, పరోక్షంగా మరో 500 మంది దాకా ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

ప్రారంభించినా.. తెరుచుకోలేదు

పులివెందుల బనానా ప్రాసెసింగ్ క్లస్టర్‌ను 2023 అక్టోబర్ 24న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన తలుపులు తెరుచుకోలేదు. భవన నిర్మాణం, యంత్రాలు, ఏటీఆర్ సోలార్ గదులు ఇలా అన్నీ ఏర్పాటయ్యాయి. దాదాపు ఒకటిన్నర సంవత్సరాలుగా తలుపులు తెరుచుకోలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.80లక్షలు రావాల్సి ఉండడం, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడంతో బిల్లులు మంజూరులో కొంత జాప్యం జరిగింది. ఇంతలో ఎన్నికల హడావుడి మొదలు కావడంతో పూర్తిగా పక్కనపెట్టేశారు. ఇదిలా ఉండగా సివిల్ పనులు చేసిన కాంట్రా క్టర్‌కు దాదాపు రూ.25 లక్షల బిల్లులు పెండింగ్ ఉన్నట్లు తెలిసింది. దీంతో ఆ కాంట్రా క్టర్ తాళాలు తనవద్దే ఉంచుకున్నట్లు తెలిసింది. దీనిపై వివరణ అడిగేందుకు మార్కె టింగ్‌శాఖ ఏడీని ఆంధ్రజ్యోతి ఫోన్‌లో ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

కూటమి ప్రభుత్వం చొరవ చూపేనా..

దాదాపు 98శాతం పనులు పూర్తై ప్రారంభానికి నోచుకోని పులివెందుల బనానా ప్రాసెసింగ్ క్లస్టర్‌పై కూటమి ప్రభుత్వం చొరవ చూపేనా అని పలువురు రైతులతో పాటు నిరుద్యోగులు, చిరువ్యాపారులు సైతం ఆశగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేకపోవడంతో పలు రకాల బనానా ఉత్పత్తుల కోసం పులివెందుల వైపు చూసే అవకాశం ఉంది. ఇప్పటికే అరటికాయల సీజన్ ప్రారంభమైంది. దేశంలోని పంజాబ్, మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులు దిగు తున్నారు. మొదటి గెల అయిపోతుంది, రెండవ గెలకు ధర తక్కువగా పలుకుతుంది. క్లస్టర్ తెరుచుకుంటే రెండవ గెలను రైతులు క్లస్టర్‌కు విక్రయించే అవకాశాలు ఉన్నాయి. గెలల అనంతరం చెట్టును కూడా క్లస్టర్‌కు ఇచ్చే అవకాశం ఉంటుంది. దీంతో రైతుకు మరింత ఆదాయం చేకూరే అవకాశం ఉంది. కావున కూటమి ప్రభుత్వ చొరవ చూపి ప్రారంభించాలని కోరుతున్నారు.



బనానా ప్రాసెసింగ్ క్లస్టర్‌లో నిరుపయోగంగా ఉన్న యంత్రాలు

జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షకు విశేష స్పందన



పరీక్షను పర్యవేక్షిస్తున్న ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్

కడప రూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి) : జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సమం కార్యాలయంలో శనివారం నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షకు విశేష స్పందన లభించినట్లు భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు టి.ఈశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సి.సుబ్రమణ్యంలు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు 100 ప్రశ్నలతో కూడిన మల్టిపుల్ చాయిస్ ప్రకారం నిర్వహించిన మోడల్ పరీక్షకు 40 మంది న్యాయవాదులు హాజరయ్యారన్నారు. అభ్యర్థులు పరీక్ష రాయడం పూర్తి కాగానే కీని విడుదల చేసి సరిచూసుకోగా షేక్ ముస్తఫా 86 మార్కులు, సి. రాజ్యలక్ష్మి 84, ఏ రాహుల్ 80 మార్కులతో టాపర్స్‌గా నిలిచారన్నారు. కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రవదన, ఉపాధ్యక్షులు ఉమాదేవి, ట్రెజరర్ సురేష్, స్పోర్ట్స్ సెక్రటరీ చిన్నయ్య ఐఏఎల్ నాయకులు నాగసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటశి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి



అరటి పంటను పరిశీలిస్తున్న ప్రవీణ్‌కుమార్

లింగాల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కె టింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్‌కుమార్‌ను రైతులు కోరారు. లింగాలలో శనివారం ఆయన ప్రకృతి వ్యవసాయం ద్వారా అరటి సాగుచేస్తున్న రైతు రామాంజనేయులురెడ్డి పొలా లను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసే అరటి మొక్కలు సరఫరా చేయాలని రైతులు కోరారు. ఇందుకు ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులే అరటి మొక్కలు ఉత్పత్తి చేసేలా చర్యలు చేపడు తామని ఆయన తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి రైతు లకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

సాహిత్య వారసత్వ సంపదను కాపాడాలి



ఉగాది పురస్కారాలు అందుకున్న జిల్లా రచయితలకు సత్కారం

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు ఆది నుంచి సాహిత్యపరంగా గొప్ప పేరుందని, ఆ వారసత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యత మీపైనే ఉందని అతిథులు అన్నారు. శనివారం ఇటీవల ప్రభుత్వం ద్వారా ఉగాది పురస్కారాలు అందుకున్న జిల్లా కవులను ఇంటాక్ సంస్థ స్థానిక మానస సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించింది. సంస్థ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు లయన్ కె.చిన్నపరెడ్డి అధ్యక్షతన యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర్‌రెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాష, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీర సుదర్శన్‌రెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మునిరెడ్డి తదితరులు ఈ సందర్భంగా పురస్కార గ్రహీతల సాహితీ సేవలను కొనియాడారు. అనతరం పురస్కార గ్రహీతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు తమకు లభించిన ఉగాదిపురస్కారాల జ్ఞాపికలను సభికులకు ప్రదర్శించారు. అనంతరం పురస్కార గ్రహీతలు మొగలిచెండు సురేష్ డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ వేంపల్లె షరీఫ్, డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తమ మనోభావాలను తెలియజేశారు.

పాల వ్యాపారి నుంచి రూ.12వేలు దోపిడీ



సీఐకి ఫిర్యాదు చేస్తున్న బాధితుడు

చెన్నూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కమలాపురం రోడ్డులో గల మదీనా ఇంజనీరింగ్ కాలేజీ వద్ద శనివారం మధ్యాహ్నం ఓ పాల వ్యాపారిని ద్విచక్ర వాహనంలో అడ్డగించిన ముగ్గురు అతని వద్ద నుంచి రూ.12వేలు దోచుకెళ్లారు. వల్లూరు మండలం గంగాయపల్లెకు చెందిన డి.సుబ్బారెడ్డి అనే వ్యక్తి కడపకు పాలు తీసుకెళ్లి అమ్ముకొని వచ్చేవాడు. ఈ నేపథ్యంలో రోజుమాదిరే శనివారం పాలు అమ్మి ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తుండగా మదీనా కాలేజీ వద్ద కమలాపురం నుంచి కడప వైపు ద్విచక్ర వాహనంలో వెళుతున్న ముగ్గురు యువకులు అడ్డుపడ్డారు. ఆ వెంటనే కొట్టి అతని వద్ద నుంచి రూ.12వేలు దోచుకు న్నారు. బాధితుడు జరిగిన విషయాన్ని సీఐ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి



కమలాపురం రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా రాప్తాడు నగర పంచాయతీ ఆఫీసు సమీపంలో గుర్తు తెలియని ఓ వృద్ధుడు మృతి చెందినట్లు సీఐ రోషన్ తెలిపారు. ఇతను కమలా పురం వాసి అని సమాచారం వచ్చిందని.. గత ఎనిమిది నెలల నుంచి రాప్తాడులో భిక్షాటన చేస్తూ గురువారం చనిపోయినట్లు తెలిసిందన్నారు. ఇతని అడ్రస్ తెలిస్తే సీఐ 9121100529, ఎస్ఐ విద్యాసాగర్ 9121100532 నెంబరుకు సమా చారం ఇవ్వాలన్నారు.


కుక్కల దాడి నుంచి పొడదుప్పిని కాపాడిన గ్రామస్థులు



గ్రామంలోకి వచ్చిన పొడదుప్పి, అడవిలోకి గ్రామస్థులు వదిలేయడంతో పరుగులు తీస్తున్న దృశ్యం

కలసపాడు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అడవి నుంచి గ్రామంలోకి వచ్చిన పొడదుప్పిని శనివారం కుక్కల బారి నుంచి సింగరాయపల్లె గ్రామస్థులు కాపాడారు. గ్రామ సమీపంలోని అడివి నుంచి ఉదయం దుప్పి గ్రామంలోకి రాగా కుక్కలు వెంబడించాయి. గమనించిన గ్రామస్థులు కుక్కల బారి నుంచి రక్షించి అటవీ సిబ్బందికి సమా చారం ఇచ్చారు. పోరుమామిళ్ల ఫారెస్టు రేంజ్ అధికారి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె సెక్షన్ ఆఫీసర్ రమణయ్య, మామి ళ్లపల్లె బీట్ ఆఫీసర్ భారతి, డాగ్‌స్క్వాడ్ అధికారి హసన్ గురయ్య, ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది గ్రామస్థులు కలిసి వాహనంలో ఎక్కించి వా గు సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. దుప్పిని కాపా డిన సింగరాయపల్లె గ్రామస్థులకు అటవీఅధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

సరదాగా ఈతకు వెళ్లిన యువకుడు మృతి



మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు, శివ (ఫైల్‌ఫొటో)

పులివెందుల టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సరదా కోసం ఈతకు వెళ్లిన శివ (30) అనే యువకుడు మృతి చెందిన సంఘటన పులివెందుల మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి పంచాయతీ కుమ్మరాంపల్లి గ్రామానికి చెందిన సుబ్బరాయుడు, బుజ్జమ్మల రెండో కుమారుడు శివ పట్టణంలోని ఎస్బీఎస్ హోం నీడ్స్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఇంటి సమీపంలో ఉన్న కాల్వలో శివ స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత కొట్టే సమయంలో ఫిట్స్ రావడంతో శివ నీటిలో మునిగిపోయాడు. స్నేహితులు గమనించి బయటికి తీసేసరికి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. చేతికొచ్చిన కొడుకు మృతితో వారి కుటుంబం విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

కొత్త పింఛన్ బిల్లును ఉపసంహరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఏకపక్షంగా తీసుకువస్తున్న కొత్త పింఛన్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కడప నగరం ఎస్టీయూ భవన్‌లో జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎస్ఎండీ ఇలియాస్ బాష అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పింఛన్ పెంపుదల అనేది భారత రాజ్యాంగలోని ఆర్టికల్-14లోని ఆదేశాలని, వాటిని ఇపుడు ఉల్లంఘించడం ఎంతమాత్రం సరికాదన్నారు. సీపీఎస్/జీపీఎస్ స్థానంలో ఆమోదయోగ్యమైన పింఛన్ విధానం అమలు చేస్తామన్న ప్రభుత్వ మేనిఫెస్టో హామీని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏఐఎస్‌టీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ 12లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ పింఛనర్లకు చెల్లించాల్సిన 11వ పీఆర్సీ, డీఏ, సరెండర్ లీవ్, సీపీఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి దాదాపు రూ.23వేల కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. వెంటనే చెల్లింపులకు సంబంధించి రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు కె.సురేష్‌బాబు, రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, బాలగంగిరెడ్డి, రషీద్‌ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డి ప్రసంగించారు. సమావేశంలో కడప జిల్లా ఇన్‌చార్జి శివశంకర్ రాష్ట్ర నాయకుల గురుకుమార్, దాదాపీర్, గురుప్రసాద్, రవిశంకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశంచుకోవాలి : ఎమ్మెల్యే మాధవి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే వారు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ప్రభుత్వ విప్ కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం కలిగి ఉండాలని సూచించారు. శనివారం కడప నగరం శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఆ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన వార్షికోత్సవ వేడు కలను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో సాంకేతిక పరమైన విద్యను అందివ్వడం అభినందనీయమన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రపసాద్ మాట్లాడుతూ శ్రీనివాస విద్యాసంస్థలు క్రమశిక్షణతో విద్యను అందించడం సంతోషకరమన్నారు. ఈ విద్యాసంస్థ నుంచి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజు, డాక్టర్ యు.మోహన్‌కుమామార్ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సదర్శకులను అలరించాయి.

రాములోరి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

- టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు



కోదండరామాలయంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఒంటి మి ట్ట లోని కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వ హి స్తు న్నట్లు అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన కోదండరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోవడంతో ప్రభుత్వం తరపున ఉత్సవాలు నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014లో ప్రకటించారని గుర్తు చేశారు. అలాగే ఒంటిమిట్ట చెరువుకు సాగునీరు అందేలా శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశారన్నారు. ఈనెల 11న జరగనున్న సీతారాముల కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేస్తారన్నారు. పా ర్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రా యుడు, నాయకులు సుబ్రమణ్యం, రోశయ్య, వెంకటరమణ, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

విజయవాడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): యువతి అనుమానాస్పద స్థితిలో చనిపోయినట్లుగా విజయవాడ మాచవరం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. విజయవాడ 5వ డివిజన్ ఫిలిమ్ కాలనీలో ఉంటున్న మచ్చ సరస్వతి, చైతన్యలకు ముగ్గురు పిల్లలు. సరస్వతి(36) హెల్ప్ హాస్పటల్లో డాక్టర్‌గా, భర్త చైతన్య ఆయుర్వేద డాక్టర్‌గా పనిచేస్తున్నారు. సరస్వతి ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటలకు డ్యూటీకి వెళ్లి రాత్రి 8గంటలకు ఇంటికి వస్తారు. సర స్వతి చిన్న కుమారుడిని చూసుకునేందుకు కడప జిల్లా బద్వేలులో ఉంటున్న అక్క కూతురు బెల్లం శరణ్య(19) 3 నెలల నుంచి ఇక్కడే ఉంటోంది. సరస్వతి ప్రతి రోజూ డ్యూటీకి వెళ్లాక సాయంత్రం సమ యంలో ఇంటికి ఒకసారి ఫోన్ చేసి మాట్లాడుతుంది. ఇదే క్రమంలో శుక్రవారం సాయంత్రం ఇంటికి ఫోన్ చేయగా శరణ్య స్పందిం చలేదు. ఫోన్ ఎంతకీ తీయకపోవడంతో ఇంటికి వచ్చి తలుపులు కొట్టినా తీయలేదు. దీంతో చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు పగలకొట్టి లోనికి వెళ్లి చూడగా శరణ్య బెడ్‌రూమ్‌లో చున్నీతో ఫ్యానుకు ఉరేసుకుని ఉంది. 108కి కాల్ చేయగా వారు వచ్చి చూసి అప్పటికే చనిపోయినట్లుగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న మాచవరం సీఐ ప్రకాష్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలు సేకరించారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

VEHICLE FOR SALE
ఇన్నోవా 2.5G AC 2015 మోడల్ 7 సీటర్, 8 సీటర్, 142000 KM సీల్డ్ టైర్లు4, ఫైనాన్స్ అవైలబుల్. సంప్రదించండి: 8801277691.
AJT - 1123

VEHICLE FOR SALE
బొలెరో Ex 7 సీటర్, 2WDB 2017 మోడల్ DI 4 వీల్స్ స్ప్రింగ్ ప్లేట్ 54000 KM ఫైనాన్స్ అవైలబుల్. సంప్రదించండి: 9704766039
AJT - 1122

TO-LET
తిరుపతి తుడా రోడ్డు, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఎదురుగా, ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్ మరియు ఆఫీసులకు అనుకూలం. అద్దెకు ఇవ్వబడును. సంప్ర. : 99631 67575
AJT - 200771

WANTED
తిరుపతిలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ (M/F), Lady టెలికాలర్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటీవ్ ఇవ్వబడును. సెల్: 73860 67366.
AJT - 1109

WANTED
Wanted శ్రీకాళహస్తి STEPS NGO నందు పనిచేయుటకు ANM / GNM కావలెను. (Q) ANM (MPHW) అప్లికేషన్స్ Steps. Steps.srk@gmail.com పంపగలరు. సంప్ర. : 93900 28595, 79897 27460
AJT - 1126

ఎర్త్ అండ్ మూవర్స్
పాత భవనాలను, బిల్డింగ్‌లను కొట్టి సైట్ క్లియర్ చేసి సెల్లార్ గుంతలు, పిల్లర్ గుంతలు ఎత్తి ఇవ్వబడును. మరియు సిమెంట్ రోడ్డు బ్రేకింగ్ చేయబడును. సంప్ర. : 86109 26629, 91216 62024
AJT - X

LEASE / RENT
Office Space Available for Lease/Rent.1500 Sqft in ECCO Greens Designated Technology Park with Good Parking Space and beside Companies like AGS health, Exafluence, Parikar etc., near Marasa Sarovar Hotel, Karakambadi Road, Tirupati. Contact. 8317501188
AJT - 1125

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 200853

CHANGE OF NAME
I, Puttna Naveen Kumar (Old Name), S/o P. Sankaraiah, R/o 1-10/5, Thummalagunta, Tirupati Rural, Tirupati Dist., - 517502, Andhra Pradesh. I Changed my name to PUTTNA NAVEEN KUMAR REDDY. Henceforth, I will be known as PUTTINA NAVEEN KUMAR REDDY (New Name)
AJT - 1124

CHANGE OF SURNAME
I, Palapati Aruna (Old Name) W/o Kiran Kumar Reddy Palapati, R/o 2-58, Dhiguva Reddyvari Palli, Chandragiri, Andhra Pradesh- 517101, I changed my Name to KUPPIREDDYGARI ARUNA (New Name), Henceforth, I will be known as KUPPIREDDYGARI ARUNA.
AJT - 1120

CHANGE OF NAME
I, Peddathimmareddigari Venkatramana Reddy, S/o P. Raja Reddy, residing at D.No. 23-10-69/17, New Maruthi Nagar, Rudra Maruthi Temple, M.R. Palli, Tirupati Urban Mandal, Tirupati District, A.P., I changed my Name to VENKATRAMANA REDDY PEDDATHIMMAREDDYGARI, Henceforth, I will be known as VENKATA RAMANA REDDY PEDDATHIMMAREDDYGARI (New Name).
AJT - 1121

WANTED
తిరుపతి ప్రముఖ ఆఫీస్ నందు లేడీ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా (తిరుపతి వాళ్ళు మాత్రమే) పని చేయుటకు కావలెను. టూ వీలర్ కలిగి వుండవలెను. డైలీ 5 గంటల డ్యూటీ సంప్ర : 90102 51116.
AJT - 200791

WANTED
Staff, PROs & Counselors for Sri Vedanarayana Junior & Degree College, Narayanavanam Road, Puttur. Cont. : 9494065427
AJT - 167830

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు. చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

నిమ్మనపల్లిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు





తంబళ్లపల్లెలో..



పెద్దమండ్యంలో..

బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

● ఘనంగా జయంతి వేడుకలు

పీలేరు రూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని భారతీయ అంబేడ్కర్ సేవ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత గండికోట వెంకటేష్ అన్నారు. పీలేరు మండలంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామాన్య కుటుంబంలో జన్మించి స్వాతంత్ర్య సాధనలో విశేష కృషి చేశారని కొనియాడారు. భారతదేశ ఉప ప్రధానిగా, కార్మిక, వ్యవసాయశాఖ మంత్రిగా దేశప్రజలకు సేవలందించారన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా సుదీర్ఘకాలం పని చేశారని, ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి బడుగుల అభ్యున్నతికి కృషి చేశారని ప్రశంసించారు. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎంఈవో లోకేశ్వర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

నిమ్మనపల్లిలో..

నిమ్మనపల్లి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని ఎంఆర్‌పీఎస్, ఎంపీఎస్, అనుబంధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పెద్దమాదిగపల్లిలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్వర్‌రావు, రాజశేఖర్, రాజేష్, గగన్, హేమంత్, శ్రీనివాసులు, చరణ్, హరిబాబు, శశిధర్, రెడ్డిప్రసాద్, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువులో..

ములకలచెరువు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ములకలచెరువులో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ, బీఎస్పీ, డీహెచ్‌పీఎస్, బాస్ నేతలు అంజనప్ప, మంచాల హరికుమార్, పెద్దపాళ్యం సోమశేఖర్, మంత్రాల రమణ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమయోధుడు, భారత తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి వేటా మల్లికార్జున అన్నారు. శనివారం జగ్జీవన్‌రామ్ జయంతిని తంబళ్లపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిత కూడలి వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పోర్డు నరసింహులు, రఘుపతి, మల్లికార్జున, ముదివేడు బాలాజి, వేమన్న, ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో..

పెద్దమండ్యం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం భారత ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ అధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో పాటుగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): భారత మాజీ ఉపప్రధాని బాబూజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బి.కొత్తకోటలో ఘననివాళులు అర్పించారు. ఎమ్మార్పీయస్, బాస్ నాయకులు వేర్వేరుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన ఘనతను స్మరించుకున్నారు. ఎన్నో పదవులను అలంకరించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి అని, దేశప్రజలందరూ గుర్తించుకోవాల్సిన మహనీయుడుగా అభివర్ణించారు. కార్యక్రమాలలో ఎమ్మార్పీయస్, భారతీయ అంబేడ్కర్ సేన ప్రతినిధులు పాల్గొన్నారు.



ములకలచెరువులో..



బి.కొత్తకోటలో..



పెద్దతిప్పసముద్రంలో..

వక్ఫ్ సవరణ బిల్లుపై వైసీపీ ద్వంద్వ వైఖరి

● ముస్లిం మైనారిటీలను మభ్యపెడుతున్న జగన్

● రాజంపేట పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్



విలేకర్ల సమావేశంలో మాట్లాడతున్న ఆర్‌జే వెంకటేశ్

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో ఒకలా, రాజ్యసభలో మరొకలా వైసీపీ ఎంపీలు ద్వంద్వ వైఖరి అవలంబించారని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్ ధ్వజమెత్తారు. శనివారం స్థానిక నిమ్మనపల్లె సర్కిల్ వద్ద టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు వైసీపీ మేలు చేస్తుందని చెప్పుకునే జగన్ వక్ఫ్ బిల్లును ఆమోదించడంలో లోక్‌సభలో నాటకాలాడి, రాజ్యసభలో బిల్లుకు ఆమోదం తెలిపారని ఆరోపించారు. ఇంత జరిగినా వైసీపీ ఇన్‌చార్జి నిస్సార్ అహ్మద్ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మదనపల్లె ముస్లిం మైనారిటీలకు వైసీపీ వైఖరిపై నిస్సార్ అహ్మద్ సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గండికోట గణేష్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ కల్యాణోత్సవానికి పూర్ణాక్షితల సమర్పణ



వాల్మీకిపురం పట్టాభిరామాలయంలో పూర్ణాక్షితలు సమర్పిస్తున్న కంభం నిరంజన్‌రెడ్డి

వాల్మీకిపురం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పట్టాభిరామాలయంలో మూడు రోజులుగా టీటీడీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 8వ తేదీ జరగనున్న సీతారాముల కల్యాణోత్సవ వేడుకలకు పట్టణానికి చెందిన పసుపులేటి వంశస్తులు పూర్ణాక్షితలు అందజేశారు. శనివారం సాయంత్రం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ అర్చకులకు పూర్ణాక్షితలు అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులి నరేంద్రరెడ్డి, మార్కెట్ ఛైర్మన్ చంద్రమౌళి, టీడీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, నాయకులు నారాయణ, గాంధీపేట రమణ, రాజేంద్రాచారి, కోనూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బంది సేవలు ప్రశంసనీయం



108 సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు

గుర్రంకొండ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నిరంతరం ప్రజాసేవలో ఉండే 108 సిబ్బంది సేవలు ప్రశంసనీయమని డాక్టర్ రవీంద్రనాయక్, ఎస్ఐ మధురామచంద్రుడు అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో 108 సిబ్బందిని రీడో సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేయడం 108 సిబ్బందికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రీడో సంస్థ కార్యదర్శి ఐలా ఈశ్వరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు ప్రమాద బీమా చేయించాలి

● పశు వైద్యాధికారి సురేశ్

నిమ్మనపల్లి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాడి రైతులు తమ పశువులకు ప్రమాదబీమా చేయించుకోవాలని పశువైద్యాధికారి సురేశ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పశువులు ఏదైనా ప్రమాదంలో మరణిస్తే వాటికి ప్రమాద బీమా ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఒక ఆవుకు ప్రీమియం రూ.300లను చెల్లిస్తే మిగిలిన రూ.2వేలను ప్రభుత్వం చెల్లింస్తుదని తెలిపారు. ఈ బీమా కాలపరిమితి మూడేళ్ల పాటు వుంటుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తరగతులు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి

● ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన



సెలవురోజున తరగతులు నిర్వహించిన పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సెలవు ప్రకటించినా మదనపల్లెలో ప్రైవేటు విద్యాసంస్థలు తరగతులు నిర్వహించారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో తరగతులు నిర్వహిస్తున్న పలు విద్యాసంస్థల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం అన్ని సంస్థలకు సెలవు ప్రకటించిందన్నారు. కాని మదనపల్లెలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు నిబంధనలు అతిక్రమించి తరగతులు నిర్వహించారన్నారు. ఈ విషయమై ఆధారాలతో సహా కలెక్టర్, విద్యాశాఖాధికారికి వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఫ్రిద్, జయబాబు, సమీర్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోమశేఖర్



ములకలచెరువు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దపాళ్యం సోమశేఖర్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని పెద్దపాళ్యంకు చెందిన సోమశేఖర్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా కమిటీలో చోటు కల్పించారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానని సోమశేఖర్ తెలిపారు.

న్యాయవాది సలీంకు టీడీపీ నాయకుల సన్మానం

బి.కొత్తకోట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోటకు చెందిన ప్రముఖ న్యాయవాది సలీంకు అరుదైన గౌరవం దక్కిన నేపథ్యంలో పట్టణానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. హైకోర్టు న్యాయవాదిగా పని చేస్తున్న సలీంను అమరావతి స్టాండింగ్ కౌన్సిల్ ఫర్ ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఇన్ హైకోర్టుగా నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనల మేరకు మూడేళ్లపాటు ఈయన ఆ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బి.కొత్తకోటకు చెందిన వ్యక్తికి ఈ గౌరవం దక్కడం శుభపరిణామని, భవిష్యత్తులో సలీం మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామిరెడ్డి, నాయకులు కుడుం శ్రీనివాసులు, బంగారువెంకట్రమణ, గూటంఈశ్వరప్ప, సమీవుల్లా, రాజా చాకనా, సుకుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాది సలీంను అభినందిస్తున్న టీడీపీ నాయకులు

కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్

బి.కొత్తకోట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమ పథకాలు, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా శనివారం ఆయన బి.కొత్తకోటకు చేరుకొని స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో భారత్ ఒక శక్తివంతమైన దేశంగా రూపుదిద్దుకుంటోందన్నారు. ప్రపంచంలోని అగ్ర రాజ్యాల సరసన భారత్‌ను నిలిపేందుకు మోదీ కృషిచేస్తున్నారని అన్నారు. పేదల ఇళ్లనిర్మాణం కోసం కేంద్రం ప్రధానమంత్రి ఆవాజ్ యోజన ద్వారా రూ.1.50లక్షలు, రాష్ట్ర వాటా రూ.1.00లక్షతో పాటు ఉపాధిహామీ ద్వారా రూ.50 వేలు ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం వేల కోట్ల నిధులు ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం మోదీని అనుసరిస్తూ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ప్రజలందరూ బీజేపీని బలపరచాలని, పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోరంట్ల రమేష్, కావడి రవీంద్ర, ముకుంద, షౌకత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

గుర్రంకొండ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని తరిగొండలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో అర్చన, పంచామృతాభిషకం, విశేష పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గృహనిర్మాణ పనులను వేగవంతం చేయండి

● తహసీల్దార్ సయ్యద్ అహ్మద్



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సయ్యద్ అహ్మద్

పెద్దమండ్యం ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలని తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ పెర్కొన్నారు. శనివారం ఆయన మండలంలో జరుగుతున్న గృహనిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి పొజిషన్ సర్టిఫికేట్లను సకాలంలో ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ ఇమ్రాన్ అక్రమ్, వీఆర్వో విశ్వంభర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

50 వసంతాల వేడుకలకు సన్నాహాలు

● సమావేశమైన జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

ములకలచెరువు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ములకలచెరువు జడ్పీ హైస్కూల్ ఏర్పాటు చేసి 50 ఏళ్ళు పూర్తి చేసుకోవడంతో గొల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈక్రమంలో శనివారం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. వచ్చే నెల చివర్లో వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈనెల 20వ తేదీన మరోసారి సమావేశమై వేడుకల నిర్వహణకు కమిటీలు వేద్దామని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులందరూ హజరుకావాలని వారు కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాధవరెడ్డి, తోట గిరిధర్, మోబీన్‌బాషా, కండెక్టర్ శ్రీధర్, సయ్యద్‌బాషా, లక్ష్మీకాంత్, మతీన్‌బాషా, ప్రభాకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, పాస్టర్ శ్రీనివాసులు, ప్రసాద్, శ్రీరాములునాయక్, ముస్తఫా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు



సీతారామస్వామి జలాభిషేకం కోసం కలశాలతో నీళ్లు తీసుకెళుతున్న మహిళలు

పీలేరు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పీలేరులో శ్రీరామనవమి ఉత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రకాశం రోడ్డులో ఉన్న కోదండరామస్వామి, సదుం రోడ్డులోని కల్యాణ సీతారామస్వామి ఆలయాల్లో శని వారం సాయంత్రం పూజా కార్యక్రమాలతో ఉత్సవాలను ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ఆరంభించారు. స్థానిక వినాయకస్వా మి ఆలయం నుంచి ముత్తైదువులు సదుం రోడ్డులోని కల్యాణ సీతారామస్వామి ఆలయానికి పవిత్ర జలాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామి, అమ్మవారికి అభిషేకం చేశారు. కోదండరా మస్వామి ఆలయంలో కలశ స్థాపన, పుణ్యావహచనం నిర్వహిం చారు. ఆదివారం స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ముస్తాబైన ఆలయాలు

తంబళ్లపల్లె, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకలకు మండలంలోని పలు ఆలయాలను సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయాలకు రంగులు వేసి, విద్యుద్దీపాలు, మామిడి తోరణాలతో అలంకరించారు. స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించేందుకు మండపాలతో పాటు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. సీతారాములను దర్శించుకునేందుకు వీలుగా క్యూలైన్లతో పాటు భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా కోటకొండలో అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త జి.రామచంద్ర, ప్రజలు తెలిపారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం ఓఎస్డీ మధుసూదన్ హాజరుకానున్నట్లు వారు తెలిపారు.



ముస్తాబైన కోటకొండఅభయాంజనేయస్వామి ఆలయం